మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | సోమవారం | 11-08-2025 | సంపుటి : 14 | సంచిక :66 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Monnday | 11-08-2025 | Volume :14 | Issue:66 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలుకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

## ఇక గేట్ వే అఫ్ హైదరాబాద్..

### మారిపోనున్న రూపురేఖలు.. సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు..





హైదరాబాద్ నగరాభివృద్ధిపై మరింత ఫోకస్ పెట్టారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. నగరాభివృద్ధి ప్రణాళికలపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి.. హైదరాబాద్ కోర్ అర్బన్ సిటీ ఏరియాలో చేపట్టే మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్‌ను బహుళ ప్రయోజనాలుండేలా అత్యంత అధునాతనంగా నిర్మించాలని ఆదేశించారు. హైదరాబాద్‌కు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు స్వాగతం పలికేలా హైదరాబాద్ ముఖ ద్వారంగా ఓఆర్ఆర్‌పై గేట్ వే అఫ్ హైదరాబాద్ నిర్మించాలని చెప్పారు.

వరల్డ్ క్లాస్ జోన్‌గా బాపూఘాట్ చుట్టు ఉన్న ఏరియా

ఓఆర్ఆర్‌కు ఒక వైపున ఎకో థీమ్ పార్క్ అభివృద్ధి చేసి..మరోవైపున బాపూ ఘాట్‌వైపు భారీ ఐకానిక్ టవర్ నిర్మించాలని చెప్పారు ముఖ్యమంత్రి. అందుకు తగిన విధంగా డిజైన్ల రూపొందించాలని అధికారులను ఆదేశించారు. బాపూఘాట్ చుట్టూ ఉన్న ఏరియాను వరల్డ్ క్లాస్ జోన్‌గా అందరిని ఆకట్టుకునేలా డిజైన్ చేయాలని చెప్పారు. హిమాయత్ సాగర్ దగ్గర అప్రోచ్ రోడ్ నుంచి అత్తాపూర్ వైపు వెళ్లేందుకు కొత్త ఫ్లైఓవర్ నిర్మించాలన్నారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. గాంధీ సరోవర్ చుట్టూ ఈ ఫ్లైఓవర్ కనెక్టివ్ కారిడార్‌లా ఉండాలని అధికారులకు సూచించారు.ఎయిర్ పోర్ట్ నుంచి నేరుగా గాంధీ సరోవర్‌కు చేరుకునేలా ఈ కనెక్టివిటీ ఉండాలన్నారు.

గాంధీ సరోవర్ దగ్గర ప్రపంచంలోనే ఎత్తయిన ఐకానిక్ టవర్

గాంధీ సరోవర్ దగ్గర నిర్మించే ఐకానిక్ టవర్ ప్రపంచంలోనే ఎత్తయిన టవర్‌గా నిర్మించాలని అధికారులకు స్పష్టం చేశారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. ఈ మేరకు సాధ్యా సాధ్యాలు పరిశీలించాలని, అక్కడ ఉన్న పరిస్థితులకు అనుగుణంగా ఎంత ఎత్తున నిర్మించాలనేది అంచనాకు రావాలని సూచించారు. తాగు నీటితో పాటు వరద నీటి నిర్వహణకు వీలుగా మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్ ఉండాలని, వివిధ దేశాల్లో అమల్లో ఉన్న ప్రాజెక్ట్ నమూనాలు పరిశీలించాలని చెప్పారు. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ తాగు నీటిని హైదరాబాద్ నగర అవసరాలు తీర్చేందుకు మరింత సమర్థంగా వినియోగించుకునేలా ప్లానింగ్ చేయాలన్నారు. రెండు నెలల్లో టెండర్లు పిలిచేందుకు వీలుగా పనుల వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు ముఖ్యమంత్రి..

## సంబంధిత పత్రాలు ఇవ్వండి :






ఇంటర్నెట్ డెస్క్ : ఎన్నికల సంఘం వర్సెస్ రాహుల్ గాంధీ వ్యవహారం ముదిరిపాకాన పడుతోంది. కర్ణాటక ప్రధాన ఎన్నికల అధికారి (%జజుూ%).. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి నోటీసు జారీ చేశారు. కర్ణాటకలో గత ఏడాది (2024) లోక్‌సభ ఎన్నికల్లో ఒక ఓటరు రెండుసార్లు ఓటు వేశారంటూ రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలకు సంబంధించి ఈసీ ఈ నోటీసు జారీ చేశారు. ఆరోపణకు మద్దతుగా సంబంధిత పత్రాలు, ఆధారాలను సమర్పించాలని రాహుల్‌ను ఈసీ తన నోటీసులో కోరింది.

సదరు లేఖలో ఈసీ.. రాహుల్ గాంధీ ఇటీవలి విలేకరుల సమావేశాన్ని ప్రస్తావించారు. ఆ ప్రెస్ మీట్ లో రాహుల్ తన ప్రజెంటేషన్‌లోని కొన్ని పత్రాలు '%జుజ% డేటా' అని పేర్కొన్నారు. ఓటరు శకున్ రాణి 'పోలింగ్ అధికారి ఇచ్చిన రికార్డుల ఆధారంగా' రెండుసార్లు ఓటు వేశారని రాహుల్ ఆరోపించారు. ఒక ఓటర్ %×ణ%ని రెండుసార్లు ఓటు వేయడానికి ఉపయోగించారు.. టిక్ మార్కులను పోలింగ్ బూత్ అధికారి పెట్టారు. అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అయితే, ఒక విచారణలో శకున్ రాణి తాను ఒక్కసారి మాత్రమే ఓటు వేశానని చెప్పిందని ఎన్నికల సంఘం పేర్కొంది. రాహుల్ గాంధీ చూపించిన టిక్ మార్క్ ఉన్న పత్రాన్ని పోలింగ్ అధికారి జారీ చేయలేదని, ఇది రాహుల్ వాదనకు విరుద్ధంగా ఉందని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని ఈసీ తెలిపింది.అందుకే.. 'దయచేసి సంబంధిత పత్రాలను అందించమని మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము. దాని ఆధారంగా శకున్ రాణి లేదా మరెవరైనా రెండుసార్లు ఓటు వేశారా లేదా అనే దానిపై వివరణాత్మక విచారణ నిర్వహిస్తాము' అని ఈసీ తన లేఖలో రాహుల్ గాంధీని కోరింది. రాహుల్ గాంధీ ఈ నోటీసుకు స్పందిస్తూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నిబంధనలను గౌరవిస్తుందని.. అవసరమైన పత్రాలను సమర్పించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

## రిపోర్ట్ చూసి నిర్ఘాంతపోయాం



ములుగు, ఆగస్ట్ 10: దేవాదుల ప్రాజెక్ట్‌కు తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తామని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో నిర్మించడానికి తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. అయితే ఈ ప్రాజక్ట్ కారణంగా.. పొరుగునున్న ఛత్తీస్‌గఢ్‌లో మునిగిపోయే ప్రాంతాలకు పరిహారం ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఇక ఈ ప్రాజెక్ట్ భూసేకరణకు సంబంధించి.. సాధ్యమైనంత త్వరగా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్లను ఆయన ఆదేశించారు.రైతులకు న్యాయబద్దమైన.. మానవీయ కోణంలో ఆలోచించి పరిహారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్‌ను తమ హయాంలోనే పూర్తి చేస్తామని ప్రకటించారు. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ అందించిన రిపోర్టును సంక్షిప్తం చేసిన ముగ్గురు అధికారులు కమిషన్ నివేదిక చూసి తాము నిర్ఘాంతపోయామన్నారు. కాళేశ్వరం డిజైన్ చేసింది వారే.. కూలిపోయింది వారి హయంలోనే అంటూ బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు.కాళేశ్వరంపై విచారణకు కమిషన్ ఆదేశిస్తే.. గత పాలకుల అవినీతి, అసమర్థత కారణంగానే కూలిపోయిందని చెప్పారని తెలిపారు. ఈ రిపోర్ట్ తాను కానీ.. సీఎం రేవంత్ రెడ్డి కానీ ఇవ్వలేదని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ఇందులో ఎలాంటి రాజకీయాలు లేవని మంత్రి ఉత్తమ్ కుండబద్దలు కొట్టారు. ప్రాజెక్ట్ నిర్మించి.. కూల్చి మళ్ళీ మేమే కడతామంటే ఎలా అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. నీటిని మూడు బ్యారేజీల్లో నిలువ ఉంచ వద్దని ఎన్‌డీఎస్ఏ గతంలోనే స్పష్టం చేసిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

2 లో

అయినా నీటిని విడుదల చేస్తే గ్రామాలు కొట్టుకు పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాము తుమ్మడిహట్టి ప్రాజెక్ట్ నిర్మించి తీరుతామని స్పష్టం చేశారు. ఇక ఏపీలో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం నిర్మించి తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్ట్‌కు తాము పూర్తి వ్యతిరేకమని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని కేంద్రానికి

## కవిత షాకింగ్ కామెంట్స్





హైదరాబాద్, ఆగస్టు 10 మాజీ మంత్రి కేటీఆర్‌తో గ్యాప్‌పై మాట్లాడటానికి ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఇష్టపడలేదు. కేటీఆర్‌కు రాఖీ ఎందుకు కట్టలేదనే మీడియా ప్రశ్నకు సమాధానం చెప్పకుండా ఆమె దాటవేశారు. బీఆర్ఎస్‌పైనే ఎందుకు ఫోకస్ చేస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి ఒక మాట, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరోమాట మాట్లాడుతారని ఎద్దేవా చేశారు. ఇవాళ(ఆదివారం) బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో కవిత మీడియాతో మాట్లాడారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌కు బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ వార్నింగ్ ఇచ్చినా.. బీజేపీ హైకమాండ్ ఎందుకు చర్చించలేదని నిలదీశారు. దసరా తర్వాత సింగరేణి యాత్ర చేస్తానని ప్రకటించారు ఎమ్మెల్సీ కవిత. సింగరేణి కార్మికులకు భరోసా కల్పించేందుకే ఈ యాత్ర చేస్తున్నట్లు తెలిపారు కార్మికుల సమస్యలపై తో కలసి అలయన్స్‌గా పనిచేస్తామని వెల్లడించారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘానికి తాను గౌరవ అధ్యక్షురాలిగా ఉన్నానని చెప్పుకొచ్చారు. రాబోయే రోజుల్లో లెఫ్ట్ సంఘాలతో కలసి పనిచేస్తామని పేర్కొన్నారు. ఈసారి సింగరేణి కార్మికులకు దసరా బోనస్‌ను 37శాతం ఇవ్వాలని రేవంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి లాభాలను ఎందుకు తక్కువ చేసి చూపిస్తోందని ప్రశ్నించారు ఎమ్మెల్సీ కవిత. సింగరేణి జాగృతి, అలయన్స్ కార్మికుల హక్కుల కోసం పోరాడుతామని ఉద్ఘాటించారు. సింగరేణిని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. సింగరేణిలో రాజకీయ అవినీతి ఎక్కువ అయిందని ఆరోపించారు. రేవంత్ ప్రభుత్వం తీసుకునే కార్మిక వ్యతిరేక నిర్ణయాలపై అన్ని సంఘాలు కలిసి పనిచేయాలని సూచించారు. ఓపెన్ కాస్ట్ మైన్స్‌తో పెద్ద పెద్ద వాళ్లకు లాభం జరుగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అండర్ గ్రౌండ్ మైన్స్‌ను ఓపెన్ చేయాలని కోరారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చాక సింగరేణిలో పనిచేసేవారికి ఇండిపెండెంట్‌గా ఉద్యోగాలు ఇచ్చామని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు.

## బీజేపీలో చేరిన గువ్వల..



హైదరాబాద్: బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు సమక్షంలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బీజేపీలో చేరారు. గువ్వలకు రామచంద్రరావు కాషాయపు కండువా కప్పి పార్టీలోకి సాధారంగా

2 లో

## హైదరాబాద్‌లో సీఎం ఆకస్మిక పర్యటన

హైదరాబాద్, ఆగస్ట్ 10: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో హైదరాబాద్ మహానగరం తడిసి ముద్దవుతోంది. వరుసగా ప్రతి రోజూ నగరంలో ఏదో ఒక ప్రాంతంలో భారీ వర్షం కురుస్తూనే ఉంది. దీంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు నానావస్థలు పడుతున్నారు. రహదారులపై సైతం భారీగా వర్షపు నీరు నిలిచి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీలోని మురుగు నీరు సైతం రహదారులపైకి భారీగా వచ్చి చేరుతుంది. అలాగే ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది.

అలాంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు. ఆదివారం హైదరాబాద్‌లోని వరద ముంపు ప్రాంతాలను ఉన్నతాధికారులతో కలిసి ఆయన స్వయంగా పరిశీలించారు. ఆ క్రమంలో బల్కంపేటలోని ముంపు ప్రాంతాలను ఆయన పరిశీలించారు.అందులో భాగంగా బస్తీ వాసులతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే

2 లో



# బీమాతో అన్నదాతకు ధీమా




వాంకిడి, ఆగస్టు 10 వ్యవసాయంపై ఆధారపడ్డ అన్నదాతల కుటుం బాలకు రైతు బీమా పథకం చేదోడుగా నిలుస్తోంది. పెద్ద దిక్కు అకస్మాత్తుగా ఎదైనా కారణంతో చనిపోతే ఆ కుటుంబమంతా రోడ్డన పడుతుంది. ఏమీ చేయలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతుంది. ఇలాంటి వారికి అండగా ఉండాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం రైతు భీమా పథకాన్ని అమలు చేస్తుంది. రూ. 5 లక్షల చొప్పున అందిస్తూ ఆసరగా నిలుస్తుంది. 14 ఆగస్టు 1966 నుండి 14 ఆగస్టు 2007 మధ్యలో పుట్టి 18–59 మధ్య వయస్సున్న పట్టాదారులు మాత్రమే ఇందుకు అర్హులు. ప్రస్తుతం వ్యవసాయ శాఖ ఇందులో కొత్తగా చేరేందుకు అవకాశం కల్పించింది. రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరణలను ప్రారంభించిన వ్యవసాయ అధికారులు ఆగస్టు 13 లోగా పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. 14 నుంచి బీమా పతకాన్ని రెన్యూవల్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. కొత్తగా పట్టా పాస్‌పుస్తకాలు వచ్చిన రైతులు దరఖాస్తుఫామ్‌తో పట్టాదారు పాస్ పుస్తకం, పట్టాదారు ఆధార్‌కార్డు, నామిని ఆదార్ కార్డుతో వ్యవసాయ విస్తరణ అధికారికి దరఖాస్తులు అందించాల్సి ఉంటుంది.

రైతు కుటుంబాల్లో పెద్ద దిక్కుగా ఉండి అకాల మరణం సంభవించిన ప్పుడు వారి కుటుంబాలు రోడ్డన పడకుండా ఉండేందుకు వారికి చేదోడుగా నిలిచేందుకు ప్రభుత్వం బీమా పథకాన్ని అమలు చేస్తోంది. 2018 ఆగస్టు 15 నుంచి ఈ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చింది. నామినీకి రూ. 5 లక్షల బీమా వర్తించేలా నిర్ణయించారు. రైతు చనిపోయినప్పుడు వ్యవసాయ అధికారులు వివరాలు సేకరించి నామి నీ ఖాతాల్లో పరిహారం జమయ్యేలా చేస్తున్నారు. తొలి రెండు సంవత్సరాలు ఎప్పటికప్పుడు దరఖాస్తులు స్వీకరించారు. 2020 నుంచి ప్రతి వానాకాలంలో ఒక సారి మాత్రమే అర్హుల నుంచి సేకరిస్తున్నారు. ఇందులో భాగంగా తాజాగా దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోంది. పథకంలో చేరిన రైతు పేరట ప్రభుత్వం ఎల్ఐసీకి రూ. 3,457 ప్రీమియం చెల్లిస్తుంది.

– నిబంధనలు ఇలా..

లబ్ధిదారుడి వయస్సు పక్కాగా తెలుసుకునేందుకు ఆధార్‌కార్డు ప్రమాణికం చేశారు. ఎన్ని చోట్ల భూమి ఉన్నా ఒక ఊరిలోనిది మాత్రమే బీమాకు అవకాశం ఉంటుంది. స్వయంగా బీమా ఫారాన్ని వివరాలతో నింపి సంతకం చేయాలి. పట్టాపాసుపుస్తకం లేదా తహసీల్ కార్యాలయం కాపీ, ఆధార్‌కార్డు, నామినీ ఆధార్, ఖాతా వివరాలను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు అందించాలి. అధికారులు ఆయా వివరాలను సంబంధిత వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తారు. క్లష్టర్ కార్యాలయాల్లో ఏఈవోలు అందుబాటులో ఉండి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. కొత్తగా పట్టాపుస్తకం పొందిన వారే దరఖాస్తు చేసుకోవచ్చు. 59 ఏళ్లు నిండిన వారి పేర్లను జాబితనుంచి తొలగిస్తారు. దరఖాస్తుల స్వీకరణ గడువు సమీపిస్తున్నందుకు రైతులు ముందుకు రాకపోతే మళ్లీ ఏడాది వరకు వేచి ఉండాల్సి వస్తుంది.

– సద్వినియోగం చేసుకోవాలి..

మిలింద్ కుమార్– ఏడీఏ ఆసిఫాబాద్

రైతు బీమా పథకంలో చేరడానికి అవకాశం వచ్చింది. వ్యవసాయశాఖ నుంచి దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతుంది. ఆగస్టు 13 వరకు మాత్రమే గడువు ఉంది. సకాలంలో దరఖాస్తులు చేసుకోకపోతే మళ్లీ ఏడాది వరకు వేచి ఉండాల్సి వస్తుంది. రైతులు ముందుకు వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

# వారసంత..సమస్యల చింత

చింతలమానేపల్లి, ఆగస్టు 10 ( జిల్లాలోని గ్రామీణ ప్రజలు వివిధ అవసరాల కోసం నిత్యావసరాలు, కూరగాయలు ఇతర వస్తువుల కొను గోళ్లు వంటివి వార సంతలపై ఆధారపడుతుంటారు. ప్రధానంగా పల్లెలు, పట్టణ ప్రాంతాల్లో మండలంలోని ప్రతీ వారం నిర్వహించే వార సంతలో కనీస సౌకర్యాలు లేక సంతకు వచ్చే వినియోగ దారులకు, వ్యాపారులకు మండల ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఈ వారసంతల్లో భారీగా వ్యాపారాలు జరుగుతు న్నాయి. ఏటా లక్షల్లోనే ఆదాయం వస్తుంది. ఈ ఏడాది కూడా అంతకు మించి ఆదాయం వచ్చే అవకాశం ఉంది. ప్రతీ సంవత్సరం లక్షల ఆదాయం వస్తున్నా, సంబంధిత అధికారులు ఈ సంతలో ఎలాంటి వస తులు కల్పించపోవడం పట్ల జిల్లా ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వారసంతల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

– మండల కేంద్రాల్లో..


జిల్లా వ్యాప్తంగా 15 మండల కేంద్రాల్లో వారసం తలు కొనసాగుతున్నాయి. పలు మేజర్ పంచాయతీ ల్లోనూ వారసంతలు కొనసాగిస్తున్నారు. సంత నిర్వహా ణకు పంచాయతీలకు రూ. లక్షల్లో ఆదాయం సమకూ రుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రవుఖ పాత్ర పోషించే సంత నిర్వహణకు స్థలాలు లేక రోడ్లపైనే క్రయ విక్రయాలు జరుపుతున్నారు. అధికారుల పర్యవేక్షణ కొరవడి పలు సంత స్థలాలు ఆక్రమణలకు గురయ్యా యి. మరి కొన్ని చోట్ల రోడ్లపై సంతలు నిర్వహిస్తున్నా రు. దీంతో వారసంత రోజు ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది.

– ఆదాయం ఇలా..

పంచాయతీ అధికారులు సంతకు వేలం పాట ఉన్న ట్లు ముందుగానే ప్రజలకు తెలియజేసి ఎడాదికొక సారి వేలం పాట నిర్వహిస్తారు. ఏటా పన్నులు, పన్నేతర ఆదాయం ద్వారా జిల్లాలో రూ. ఐదు కోట్లకు పైగా ఆదాయం వస్తున్నది. కౌటాల వారసంతకు రూ. 4.20 లక్షలు, చింతలమానేపల్లి మండలంలోని రవీంద్ర నగర్ వారసంతకు రూ. 3.48 లక్షలు, చింతలమానేపల్లి మండల కేంద్రంలో నిర్వహించే వార సంతకు రూ. లక్ష, బెజ్జూర్ వారసంతకు రూ. 2.20 లక్షల ఆదాయం సమకూరుతోంది. కెరమెరి వారసంతకు రూ. 1.9 లక్షలు, వాంకిడి వారసంతకు రూ. 2.4లక్షలు, దహె గాం వారసంతకు రూ. 3 లక్షలు, జైనూరు వారసం తకు రూ. 3 లక్షలు, కాగజ్‌నగర్ నిర్వహించే వారసం తకు రూ. 3.5 లక్షలు ఆదాయం వస్తున్నది. కొన్ని సంతల నిర్వహణ గడువు ముగిసినా వివిధ కారణాల తో ఇప్పటి వరకు వేలం నిర్వహించలేదు.

– ట్రాఫిక్ సమస్య...

వారసంత రోజున ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు కూరగాయలు, నిత్యావసరాల కొనుగోలుకు ఆటోలు, జీపులు, ఇతర వాహనాల్లో వస్తుంటారు. ఈ వాహనాలకు



ప్రత్యేకంగా పార్కింగ్ స్థలం కేటాయిం చక పోవడంతో వాహనాలను రోడ్డుపైనే నిలపడం వల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. దీనికి తోడు ఆయా మండల వ్యా పారులతో పాటు, కాగజ్‌నగర్, కౌ టాల, సిర్పూర్ (టి), బెల్లంపల్లి, తదితర మండలాలు, పట్టణ ప్రాంతాల వ్యాపారులు సరకులను వాహనాల్లో తీసుకొస్తారు. వ్యాపారుల వాహ నాలకు రక్షణ లేక పోవడంతో ఆ వాహనాన్నింటినీ సంతలోనే పార్కింగ్ చేస్తున్నారు. వ్యాపారాలు చేసుకోవడానికి ప్రత్యేకంగా షెడ్లను ఏర్పాటు చేయకపోవడంతో ఎండలోనే వ్యాపా రాలు చేసుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఇకనైనా సంబంధిత అ?ధికారులు మౌలిక వసతులు కల్పించేం దుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కనీస సౌకర్యాలు కల్పించాలి..

– కేదారి, వినియోగదారుడు


వారసంతల్లో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. మండలాల్లో నిర్వహించే వారసంతలో కనీస సౌక ర్యాలు లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతు న్నారు. కనీస సౌకర్యాలైన తాగునీరు, మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది.

పార్కింగ్ స్థలం కేటాయించాలి..

– తిరుపతి, ఆటో డ్రైవర్

వారసంతకు వచ్చే వాహనాలు పెట్టుకునేందుకు స్థలం కేటాయించాలి. పార్కింగ్ స్థలం లేక పోవడంలో వాహనాలు అన్ని రోడ్డుపైనే నిలపడం వల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి.

# అమెరికాకు గట్టి షాక్ ఇవ్వబోతున్న భారత్.. యూఎస్ వస్తువులపై 50% వరకు టాక్స్..!



భారత ఉక్కు, అల్యూమినియం సంబంధిత ఉత్పత్తులపై అమెరికా 50% వరకు భారీ దిగుమతి సుంకాన్ని విధించిన తర్వాత, భారతదేశం ఇప్పుడు ప్రతీకారం తీర్చుకోవడానికి సిద్ధమవుతోంది. మనీ కంట్రోల్ కథనం ప్రకారం, భారత ఎగుమతిదారులు ఎదుర్కొన్న నష్టానికి సమానమైన నిష్పత్తిలో ఎంపిక చేసిన అమెరికా ఉత్పత్తులపై సుంకాలను విధించాలని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఈ చర్య తీసుకుంటే, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల విధానానికి భారతదేశం తీసుకునే మొదటి అధికారిక ప్రతిస్పందన ఇది అవుతుందని భావిస్తున్నారు.

ఫిబ్రవరిలో ట్రంప్ ప్రభుత్వం భారత ఉక్కు-అల్యూమినియంపై 25% సుంకం విధించడంతో ఈ వివాదం ప్రారంభమైంది. ఆ తర్వాత దానిని 50%కి పెంచారు. దీని వలన దాదాపు %వి%7.6 బిలియన్ల విలువైన భారత ఎగుమతులు ప్రభావితమయ్యాయి. అమెరికా చర్య 'జాతీయ భద్రత' పేరుతో విధించిన భద్రతా సుంకం అని, ఇది %ఔెూ% నిబంధనలకు విరుద్ధమని భారతదేశం ప్రపంచ వాణిజ్య సంస్థ (%ఔెూ%)లో వాదించింది. ఈ విషయంపై చర్చలు జరపడానికి అమెరికా నిరాకరించింది. ఆ తర్వాత భారతదేశం %ఔెూ% నిబంధనల ప్రకారం ప్రతీకారం తీర్చుకోవడానికి చట్టపరమైన సన్నాహాలు ప్రారంభించింది.

ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం, ప్రతీకార సుంకం పరిమితమైన అమెరికన్ వస్తువులపై విధించడం జరుగుతుంది. ఈ సుంకం ద్వారా వచ్చే ఆదాయం అమెరికా చర్య వల్ల భారత ఎగుమతిదారులకు కలిగే నష్టానికి సమానంగా ఉండే విధంగా ఈ వస్తువులను ఎంపిక చేస్తారు. ఒకవైపు అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం గురించి చెప్పాలంటే, మరోవైపు భారత ఆర్థిక ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఏకపక్ష చర్యలు తీసుకుంటోందని, దీనికి భారతదేశం స్పందించే హక్కు ఉందని అధికారులు చెబుతున్నారు. అమెరికా ప్రతి సంవత్సరం భారతదేశానికి %వి%45 బిలియన్లకు పైగా విలువైన వస్తువులను విక్రయిస్తుంది. అయితే ఇటీవలి సుంకాలకు ముందు భారతదేశం అమెరికాకు ఎగుమతులు %వి%86 బిలియన్ల వరకు ఉండేవి. సుంకాల యుద్ధం తీవ్రతరం కావడం వాణిజ్య లోటును మార్చవచ్చు. ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాలను ప్రభావితం చేయవచ్చు. ఫిబ్రవరిలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాణిజ్యాన్ని %వి%500 బిలియన్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే వ్యవసాయం, సున్నితమైన రంగాలలో అమెరికా డిమాండ్లను భారతదేశం తిరస్కరించింది. చర్చలను నిలిపివేసింది.



# జిఎస్ఎస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ చే ఉచిత వైద్య శిబిరం



**పోచారం ఆగస్ట్ 10 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలో చౌదరిగుడలో ఆదివారం రోజున ఉదయం 8 గంటల నుండి 1 గంట వరకు జి ఎస్ ఎస్ మల్టీస్పెషల్టి హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు, ముఖ్య అతిథిగా మాజీ ఎంపీటిసి భాస్కర్ రెడ్డి విచ్చేసి, తాను మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంలో ఎక్కువ మంది ప్రజలు చికిత్స పొందుతున్నారు. ఉచిత వైద్య శిబిరంలో 150 మందికి పైగా పరీక్షలు చేయించుకున్నారు అని, మందులు పంపిణీ చేసాము. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ భోగే రెడ్డి, షేకర్ రెడ్డి, సందీప్ రెడ్డి, వినోద్ రెడ్డి, నర్సింగ్ రావు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ దేవాలయానికి రంగులు వేయించిన బూరుగు ప్రవీణ్



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)**దేవరుప్పుల మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన బూరుగు ప్రవీణ్ తమ సొంత ఊరిపై మమకారంతో గ్రామాభివృద్ధిలో పాలుపంచుకోవాలనే ఉద్దేశంతో ఆదివారం ముత్యాలమ్మ బోనాల పండుగను పురస్కరించుకొని ముందస్తుగా గ్రామదేవత ముత్యాలమ్మ గుడికి రంగులు వేయించి దేవత మూర్తుల చిత్రపటాలను ఆర్టిస్టుతో వేయించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు బూరుగు ప్రవీణ్ ను అభినందించి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని శాలువాతో ఘనంగా సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, కడారి అంజయ్య యాదవ్, బట్ట యాదగిరి, బట్ట బలరాములు, బట్ట కొండయ్య,, బట్ట సైదులు, బట్ట పరశురాములు, వంగాల మల్లయ్య, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# శ్రీశైలం వెళ్లే భక్తులకు గుడ్ న్యూస్.. ఇకపై ఆ సమస్య ఉండదు

శ్రీశైలం–హైదరాబాద్ ఘాట్ రోడ్‌లో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు పోలీసులు వినూత్నంగా ఆలోచించారు. నిత్యం ట్రాఫిక్ సమస్యలు పెరుగుతుండడంతో డ్రోన్లను వినియోగిస్తున్నారు. వీకెండ్స్‌లో శ్రీశైలం వెళ్లే రహదారులన్నీ భక్తులు, పర్యాటకులతో నిండిపోతుంటాయి. కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్, గంటల తరబడి పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఉంటుంది. శ్రీశైలం డ్యామ్ గేట్లు ఎత్తే సమయంలో అయితే ఆ సుందర దృశ్యాలను చూసేందుకు యాత్రికులు ఘాట్ రోడ్డులో వాహనాలు నిలపడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యేది. దాదాపు 10 కిలోమీటర్లకుపైగా వాహనాలు బారులుదీరేవి. లింగాల గట్టు నుంచి బ్రహ్మగిరి వరకు వాహనాలు ముందుకు కదిలేవి కాదు. ఘాట్ రోడ్డు కావడంతో వాహనాల రద్దీ ఎక్కువైతే ప్రమాదాలు కూడా జరుగుతుండేవి. దీంతో పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేయడానికి ఎంతో కష్టపడాల్సి వచ్చేది. దీంతో శ్రీశైలంలో ట్రాఫిక్ నియంత్రణకు అధికారుల చర్యలు చేపట్టారు.

డ్రోన్ల కెమెరాతో నిఘా పెట్టి ఎప్పటికప్పుడు ఘాట్ రోడ్డులో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. శ్రీశైలం సీఐ ఆధ్వర్యంలో డ్రోన్ కెమెరాలను పోలీసులు పరిశీలించారు. ట్రాఫిక్‌తో భక్తులు ఇబ్బంది పడకుండా డ్రోన్ కెమెరాలతో శ్రీశైలం డ్యామ్ పరిసర ప్రాంతాల్లో నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని చెబుతున్నారు. అంతేకాకుండా ట్రాఫిక్ క్లియరెన్స్ కోసం ప్రత్యేక మొబైల్ పార్టీ ఏర్పాటు చేశారు పోలీసులు. ఈ చర్యలు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు ఉపయోగపడతాయని పోలీసులు తెలిపారు.



# బయోటెక్నాలజీ రంగంలో అపార అవకాశాలు



హైదరాబాద్ సిటీ, ఆగస్టు 10 బయోటెక్నాలజీ రంగం భారత దేశాన్ని 'ఫ్యూచర్ రెడీ ఇండియా'గా నిలుపుతుందని.. నేటి యువతకు ఆ రంగంలో అపార అవకాశాలు ఉన్నాయని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ అన్నారు. గచ్చిబౌలిలోని 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యానిమల్ బయోటెక్నాలజీ (ఎన్ఐఏబీ) సంస్థ అభివృద్ధి చేసిన ఐదు కిట్‌లను శనివారం ఆయన జాతికి అంకితం చేశారు. దేశంలోనే తొలి జంతు మూలకణాల బయో బ్యాంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఆయన.. ఎన్ఐఏబీ ఆవిష్కరణలు రైతులకు మేలుచేస్తాయని ఆశిస్తున్నట్టు తెలిపారు. పశువుల ఉత్పాదకత మెరుగుపడడంతోపాటు రైతుల జీవనోపాధికి భరోసా కల్పించడంలోనూ ఇవి తోడ్పతుతాయని భావిస్తున్నట్టు చెప్పారు. అందుబాటు ధరల్లో ఉండే ఈ ఆవిష్కరణలు పశువుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో అత్యంత కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. జునోటిక్ (జంతువుల నుంచి సంక్రమించే) వ్యాధులతో పోరాడేందుకు ఈ తరహా పరిశోధనలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులను దేశ భవిష్యత్తుగా పేర్కొన్న ఆయన.. దేశాన్ని తీర్చిదిద్దడంలో వారిదే కీలకపాత్ర అని స్పష్టం చేశారు. అలాగే.. విద్యార్థులకు డిజిటల్ హెల్త్‌లో మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అనంతరం ఆయన రైతులతో మాట్లాడారు. పొదుగు వాపు వ్యాధి బారిన పడుతున్న పశువులను గుర్తించడం కోసం ప్రత్యేకంగా క్యాంప్‌లను చేయాలని రైతులు విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో.. ఆ మేరకు ఏర్పాట్లు చేయాలని ఎన్ఐఏబీ డైరెక్టర్‌కు సూచించారు. కాగా.. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ప్రత్యేకమైన సంస్థ ఎన్ఐఏబీ అని కేంద్ర ప్రభుత్వానికి చెందిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ సెక్రటరీ, బీఆర్ఐసీ డీజీ రాజేశ్ ఎస్ గోఖలే అన్నారు. తమ ఇన్‌స్టిట్యూట్ ప్రస్థానంలో తాజా ఆవిష్కరణలు కీలక మైలురాయిగా నిలుస్తాయని ఎన్ఐఏబీ డైరెక్టర్ తరు శర్మ అన్నారు.ఆ 5 ఆవిష్కరణలు..

పశువుల్లో కనిపించే పలు వ్యాధులను ముందుగానే గుర్తించేందుకు, పాల నాణ్యత మెరుగుపరిచేందుకు, వాటికి ఏవైనా వ్యాధులు వచ్చినప్పుడు ఉపయోగించాల్సిన యాంటీ బయాటిక్‌లను గురించి తెలిపే కిట్‌లను ఎన్ఐఏబీ శాస్త్రజ్ఞులు శనివారం విడుదల చేశారు. వాటి పూర్తి వివరాలు..టీకా తీసుకోని పశువుల్ని గుర్తించే.. బ్రూ డివా

డాక్టర్ గిరీష్ రాధాకృష్ణన్ బృందం ఎనిమిదేళ్ల పాటు కష్టపడి అభివృద్ధి చేసిన ఈ కిట్‌తో... బ్రూసెల్లోసిస్ వ్యాక్సిన్ తీసుకున్న పశువులు, తీసుకోని పశువులను వేరు చేయడం సాధ్యమవుతుంది. బ్రూసెల్లోసిస్ అనేది బ్యాక్టీరియా వల్ల వచ్చే వ్యాధి. పశువుల నుంచి మనుషులకు సంక్రమించే బ్యాక్టీరియా ఇది. సాధారణంగా బ్రూసెల్లోసిస్ టీకాలను ఆరు-ఎనిమిది నెలల వయసున్న దూడలకు వేస్తారు. ఆ తరువాత వ్యాక్సిన్ వేసినా ఫలితాలు తక్కువగా ఉంటాయి. ఈ టీకా తీసుకున్న, తీసుకోని పశువులకు తదతనంతర కాలంలో పరీక్షిస్తే, రెండింటికీ పాజిటివ్ అనే పరీక్షలు చూపుతాయి. అలా కాకుండా ఈ పశువులను టీకా తీసుకున్న/తీసుకోని వాటిగా వేరు చేయాలంటే బ్రూ డివా కిట్ తోడ్పడుతుంది. ఒక్క రక్తపు చుక్క లేదంటే పాల చుక్క ద్వారా ఈ వ్యాక్సిన్ తీసుకున్న పశువులు, తీసుకోని పశువు ఏదో కనిపెట్టవచ్చు. ఖర్చు కేవలం 50 రూపాయలు!

గోండి పరాన్నజీవిని గుర్తించే కిట్

రక్తం లేదంటే ప్లాస్మా, సీరమ్‌లో యాంటీ టోక్సోప్లాస్మా గోండి యాంటీబాడీసను కనుగొనేందుకు రూపొందించిన కిట్.. టోక్సో ర్యాపిడ్ యాంటీబాడీ డిటెక్షన్ కిట్ ఇది. పశువులతో పాటు మనుషులకు కూడా వ్యాపించే గోండి పరాన్నజీవి ఒక్కొసారి ప్రాణాంతకం కావొచ్చు. దీనివల్ల పశువులు, మనుషుల్లో గర్భస్రావం అయ్యే ప్రమాదం ఉంది. ప్రధానంగా పిల్లులు వాటి నుంచి ఇతర క్షీరదాలకు వ్యాప్తి చెందే అవకాశం ఉంది. ఈ కిట్‌తో 10 నిమిషాల్లోనే ఫలితాలను పొందవచ్చు. ఈ కిట్‌ను డాక్టర్ అభిజీత్ దేశ్‌ముఖ్ బృందం తయారుచేసింది.జబ్బు పడ్డ పశువుకు ఏ మందు వేయాలో చెప్పే..

క్యూర్ చెక్

పశువులు జబ్బు పడినప్పుడు.. తొలుత ఒక యాంటీ బయాటిక్ వాడడం, తగ్గకపోతే మరో యాంటీ బయాటిక్ వాడటం వల్ల యాంటీ బయాటిక్ రెసిస్టెన్స్ పెరిగే ప్రమాదం ఉంది. ఇండియాలో మనుషులకే కాదు పశువులకూ ఇది ఓ సమస్యగానే ఉందిప్పుడు. ఆ సమస్యకు పరిష్కారమే క్యూర్ చెక్ కిట్. ఈ కిట్‌తో కేవలం రెండు గంటలలో



ఫలితాలను తెలుసుకుని, సరైన యాంటీ బయాటిక్ మందును పశువుకు అందించవచ్చు. పరీక్ష ఖరీదు 50 రూపాయల్లోపే ఉంటుంది. దీనిని కూడా పంకజ్ సుమన్, బృందమే రూపొందించింది.

జపనీస్ ఎన్‌సెఫలైటిసను గుర్తించే.. ర్యాపిచెక్స్

డాక్టర్ సోను గాంధీ బృందం తయారుచేసిన ఈ కిట్ ద్వారా.. జపనీస్ ఎన్‌సెఫలైటిస వైర్‌సను కనుగొనడం సాధ్యమవుతుంది. ఈ జపనీస్ ఎన్‌సెఫలైటిస వైరస్ పందుల నుంచి దోమల ద్వారా మనుషులకు వ్యాపించి, మెదడువాపు వ్యాధికి కారణమవుతుంది.

పొదుగువాపు వ్యాధిని గుర్తించే.. అడర్ కేర్

పశువులలో పొదుగు వాపు వ్యాధి (మస్టైటిస)ని కనుగొనేందుకు ఉపయోగంచే కిట్. పశువులకు పొదుగు వాపు వ్యాధి వస్తే.. పాల రంగు మారడం, పాలు నిల్వ ఉండకపోవడం, చెడువాసన వంటి లక్షణాల ద్వారా రైతులు ఆ విషయాన్ని తెలుసుకుంటారు. అయితే ఆ స్థితికి వచ్చేసరికి పశువు పొదుగులో బ్యాక్టీరియా గణనీయంగా పెరిగిపోతుంది. దీనివల్ల పాల దిగుబడి తగ్గడంతో పాటుగా నాణ్యత కూడా గణనీయంగా తగ్గిపోతుంది. పశువుతో పాటుగా రైతుకూ నష్టం కలుగుతుంది. అలా కాకుండా.. పొదుగు వాపు వ్యాధిని ముందగానే గుర్తించే కిట్ అడర్ కేర్. కేవలం 20-50 రూపాయల ఖర్చుతో ఈ పరీక్షను రైతులే స్వయంగా చేసుకునే అవకాశం ఉంది. ఈ కిట్‌ను ఇప్పటికే పలు డెయిరీ ఫార్మ్‌లు పరీక్షించి సంతృప్తిని వ్యక్తం చేశాయి. ఈ కిట్‌ను డాక్టర్ పంకజ్ సుమన్ బృందం ఐదేళ్ల పాటు కష్టపడి రూపొందించింది.

# పంచాయతీ సచివాలయం దాకా సౌర విద్యుత్ ప్లాంట్లు

## పెద్దఎత్తున సోలార్ పవర్ ఉత్పత్తికి చర్యలు


## వేగిరంగా 'ఇందిర సౌర గిరిజల వికాసం'

## కలెక్టర్లకు డిప్యూటీ సీఎం భట్టి ఆదేశం



హైదరాబాద్, ఆగస్టు 10రాష్ట్ర ప్రభుత్వం సౌర విద్యుత్తును ప్రోత్సహించేందుకు చర్యలు ముమ్మరం చేసింది. గ్రామపంచాయతీ నుంచి సచివాలయం వరకూ అన్ని ప్రభుత్వ భవనాల మిద్దెలపై సోలార్ రూఫ్‌టాప్ ప్లాంట్ల ఏర్పాటుతో పెద్ద ఎత్తున సౌర విద్యుత్తు ఉత్పత్తికి చర్యలు తీసుకోవాలని అధికారులను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. అలాగే ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం అమలును వేగిరం చేయాలన్నారు. అటవీ హక్కుల రక్షణ చట్టం (ఆర్ఓఎఫఆర్) కింద రైతులు పట్టాలు పొందిన భూముల వివరాలను పంపాలని ఏజెన్సీ ప్రాంత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ భవనాలపై సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్ఓఎఫఆర్ భూముల్లో ఇందిరా సౌర గిరిజన వికాసం అమలుపై జిల్లా కలెక్టర్లతో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇంధన శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్, ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ ఫారూఖీతో కలిసి సమీక్షించారు. ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థల భవనాలపైనా సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన వివరాలనూ పంపాలని కలెక్టర్లను మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. పార్కింగ్, క్యాంటిన్లతోపాటు కలెక్టరేట్ కార్యాలయాల ప్లాన్లను హైదరాబాద్‌కు పంపాలని సూచించారు. కలెక్టరేట్లన్నీ ఒకే నమూనాలో నిర్మించినందున సౌర విద్యుత్ ప్లాంట్ డిజైన్ కూడా హైదరాబాద్ నుంచే పంపుతామన్నారు. సౌర విద్యుత్తు ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన వివరాలను వారం లోపు ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి కార్యాలయంలో సమర్పించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. నీటి పారుదల, రోడ్లు భవనాల శాఖల పరిధిలో పెద్ద ఎత్తున ఖాళీగా ఉన్న స్థలాల వివరాలనూ అందించాలని చెప్పారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆర్ఓఎఫఆర్ చట్టం కింద పట్టాలు పంపిణీ చేసిన 6.70 లక్షల ఎకరాల భూముల్లో 'నల్లమల డిక్లరేషన్' అమలు చేస్తున్నామన్న మల్లు భట్టి విక్రమార్క.. ఆ భూముల్లో కింద ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం ద్వారా ఉచిత సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయనున్నట్టు కలెక్టర్లకు వివరించారు. అచ్చంపేటలో ప్రారంభమైన నల్లమల డిక్లరేషన్.. త్వరలోనే ఆదిలాబాద్ జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ప్రారంభించేందుకు ఆలోచిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం అమలుకు అవసరమైన వివరాలను అలసత్వం లేకుండా వారం లోపు అందజేయాలని ఆయన చెప్పారు. ఈ విషయంలో సందేహాలుంటే ఇం?ధనశాఖ ముఖ్యకార్యదర్శి, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సీఎండీలు, రెడ్‌కో వీసీఎండీని సంప్రదించాలని డిప్యూటీ సీఎం కలెక్టర్లను ఆదేశించారు.

# ఆయుష్షు పోస్తున్న అవయవదానం




హైదరాబాద్ సిటీ, ఆగస్టు 10 కోమాలోకి వెళ్లిన ఒక విద్యార్థినికి.. 48 గంటల్లోగా కాలేయ మార్పిడి చేయకపోతే బతికే అవకాశాలు లేవన్నారు ఉస్మానియా వైద్యులు. కాలేయ దానానికి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చినప్పటికీ.. వారిలో ఎవరి కాలేయమూ ఆమెకు సరిపోలలేదు. దీంతో 'జీవన్‌దాన్'లో 'సూపర్ అర్జంట్ కేటగిరీ'లో ఆమెకు ఓ బ్రెయిన్‌డెడ్ రోగి నుంచి సేకరించిన కాలేయాన్ని అమర్చారు. దీంతో ఆమె ఆరోగ్య పరిసితి మెరుగుపడింది. ఆ ఒక్క విద్యార్థినే కాదు.. ఇలా రాష్ట్రంలో ఏటా కొన్ని వందల మంది అవయవదానం కారణంగా మృత్యుకోరల నుంచి క్షేమంగా బయటపడుతున్నారు. తమ దైనందిన జీవితాన్ని సాఫీగా కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలో 'జీవన్ దాన్' ద్వారా గడిచిన 12 సంవత్సరాల్లో.. 1,673 మంది డోనర్ల నుంచి సేకరించిన 6,309 అవయవాలను, టిష్యూలను మార్పిడి చేయడం ద్వారా వైద్యులు వేలాది మందికి కొత్తజీవితాన్ని ప్రసాదించారు. అంతేనా.. తెలంగాణ రాష్ట్రం 2024లో అవయవదానంలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. నేషనల్ ఆర్గాన్ అండ్ టిష్యూ ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆర్గనైజేషన్ అవార్డు అందుకుంది. అవయవదానం పట్ల ప్రజల్లో పెరిగిన అవగాహనే రాష్ట్రంలో అవయవదానాల సంఖ్య ఎక్కువగా ఉండడానికి కారణమని వైద్యనిపుణులు చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వ కార్యక్రమమైన జీవన్‌దాన్‌లో భాగంగా అవయవదానం చేస్తున్నవారి జాతీయ సగటు 2024 లెక్కల ప్రకారం.. ప్రతి పది లక్షల మందికిగాను 0.8 మంది (అంటే ప్రతి కోటి మందిలో ఎనిమిది మంది) కాగా.. తెలంగాణలో ఆ రేటు ఏకంగా 4.88 (ప్రతి పదిలక్షల మందిలో దాదాపు ఐదుగురు)గా ఉండడం గమనార్హం.కిడ్నీలు అత్యధికం

జీవన్‌దాన్ కార్యక్రమంలో భాగంగా గడిచిన 12 ఏళ్లలో అత్యధికంగా 2,516 మందికి కిడ్నీల మార్పిడి జరిగింది. ఇక.. రాష్ట్రంలో ఈ ఏడాది ఇప్పటికే 464 అవయవమార్పిడి శస్త్రచికిత్సలు జరగ్గా.. 2024లో ఆ సంఖ్య 725గా, 2023లో 729గా ఉంది. జీవన్‌దాన్ ద్వారా కేవలం బ్రెయిన్‌డెడ్ రోగి నుంచే అవయవాలను సేకరిస్తారు. రక్తసంబంధీకులకు సంబంధించిన అవయవ దానాలను వైద్య ఆరోగ్యశాఖ పర్యవేక్షిస్తుంది. ఏదైనా ఆస్పత్రిలో రోగి బ్రెయిన్ డెడ్ అయితే అతనికి సంబంధించి సమాచారం జీవన్‌దాన్‌కు చేరుతుంది. వెంటనే కో-ఆర్డినేటర్స్ ఆస్పత్రికి వెళ్లి రోగి పరిస్థితి పూర్తిగా తెలుసుకున్న తర్వాత అవయదానం పరిస్థితి గురించి కుటుంబ సభ్యులకు వివరిస్తారు. అవయవదానానికి కుటుంబ సభ్యులు అంగీకరించిన తర్వాత ఆ వివరాలను వెంటనే జీవన్‌దాన్ కమిటీకి అందజేస్తారు. ఈ కమిటీ అత్యవసరంగా అవయవాలు కావాల్సినవారిని గుర్తించి మార్పిడికి అవకాశమిస్తారు.

నిమ్స్‌లో నోడల్ కేంద్రం

తెలంగాణలో జీవన్‌దాన్‌కు సంబంధించి నోడల్ కేంద్రాన్ని నిమ్స్‌లో ఏర్పాటు చేశారు. దీనికి డీఎంఈ చైర్మన్‌గా, నిమ్స్ డైరెక్టర్ కో-చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. గాంధీ, ఉస్మానియా ఆస్పత్రి వర్గాలకు కూడా ఇందులో భాగస్వామ్యం ఉంది. అలాగే కాలేయం, కిడ్నీ, గుండెకు సంబంధించిన కమిటీలు ఉంటాయి. ఈ కమిటీ పర్యవేక్షణలో అవయవ మార్పిడి కేటాయింపులు జరుగుతాయి. కాగా.. రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రీ తప్పనిసరిగా జీవన్‌దాన్‌లో రిజిస్టర్ అయి ఉండాలి. అలా నమోదైన ఆస్పత్రికే అవయవాలు కేటాయించి అక్కడే మార్పిడి నిర్వహిస్తారు. ఇలా రిజిస్ట్రేషన్ చేయించుకున్న ప్రతి ఆస్పత్రిలో ఓ కో-ఆర్డినేటర్‌ను నియమించాల్సి ఉంటుంది. అవయవాలు అవసరమైన వారు ముందుగా తమ పేర్లను జీవన్‌దాన్‌లో నమోదు చేసుకోవాలి. బాధితులు 040-23489494 నంబర్‌కు ఫోన్ చేసి కూడా సమాచారం తెలుసుకోవచ్చు. ఋఋళ్ళ?ఛ్ఛ్మి?.జౌఠి.జ్ఞ్నీ? అనే వెబ్‌సైట్ ద్వారా కూడా వివరాలు తెలుసుకోవచ్చు.



# వ్యభిచార ముఠా చెరలోని బంగ్లా బాలికకు విముక్తి

**మాయమాటలు చెప్పి 15 ఏళ్ల అమ్మాయిని భారత్‌కు తెచ్చిన బంగ్లా మహిళ**

**హైదరాబాద్‌లో వ్యభిచార ముఠాకు అప్పగింత**

**6 నెలలుగా బలవంతంగా వ్యభిచారం**

**విటుల వద్దకు తీసుకెళుతుండగా ఆటో నుంచి దూకి**

**పోలీసుస్టేషన్‌లోకి బాలిక పరుగు**

**సాయం చేయమని పోలీసులకు వేడుకోలు**



మదీన, ఆగస్టు 10 పాఠశాలకు వెళ్లి వచ్చే దారిలో పరిచయమైన మహిళ మాయమాటలు నమ్మి దేశం కానీ దేశమొచ్చి వ్యభిచార కూపంలో ఇరుక్కొని ఆరు నెలలుగా నరకయాతన అనుభవిస్తోన్న ఓ బంగ్లాదేశీ బాలికను హైదరాబాద్ పోలీసులు రక్షించారు. ఆ బాలికతో బలవంతంగా వ్యభిచారం చేయించిన బండ్లగూడ ఇస్మాయిల్‌నగర్‌కు చెందిన హాజిరా బేగం(41), మెహదీపట్నం మురాద్‌నగర్‌కు చెందిన షహనాజ్ ఫాతిమా (32), హాఫిజ్ బాబానగర్ సీ బ్లాక్‌కు చెందిన మహ్మద్ సమీర్(23)ను అరెస్టు చేశారు. చాంద్రాయణగుట్ట ఏసీపీ ఏ.సుధాకర్ కేసు వివరాలను వెల్లడించారు. బంగ్లాదేశ్ రాజధాని ఢాకాకు చెందిన బాధిత బాలిక(15) తొమ్మిదో తరగతి విద్యార్థిని. రోజూ పాఠశాలకు వెళ్లొచ్చే క్రమంలో రూప అనే మహిళతో ఆమెకు పరిచయమైంది. కొద్దిరోజుల్లోనే బాలికకు దగ్గరైన రూప.. తనతో వస్తే భారత్‌లోని పర్యాటక ప్రదేశాలను చూపిస్తానని నమ్మబలికింది. తల్లిదండ్రులు, స్నేహితులకు విషయం చెప్పవద్దని చెప్పింది. రూప మాటలు నమ్మిన బాధిత బాలిక ఆమె వెంట వచ్చేందుకు సిద్ధమైంది. దీంతో ఓ రోజు తల్లీకూతుళ్లమంటూ రూప, బాధిత బాలిక అర్ధరాత్రి వేళ ఓ పడవలో నదిని దాటి కోల్‌కతా చేరుకున్నారు. అక్కడి నుంచి రైలు మార్గంలో ఈ ఏడాది ఫిబ్రవరిలో హైదరాబాద్ వచ్చారు. అనంతరం వ్యభిచారం నిర్వహించే మెహదీపట్నానికి చెందిన షహనాజ్ ఫాతిమాకు ఆ బాలికను అప్పగించి రూప వెళ్లిపోయింది. ఆ మరుసటి రోజు షహనాజ్ ఆ బాలికను హాజిరా బేగంకు అప్పగించింది. కొద్దిరోజులు బాలికను ఇంట్లో బంధించిన హజీరా.. నువ్వు అనుమతులు లేకుండా భారత్‌లోకి వచ్చావు, ఎవరికైనా తెలిస్తే జైలుకి వెళతావు.. అంటూ భయపెట్టి బలవంతంగా వ్యభిచారంలోకి దింపింది. అనంతరం మహ్మద్ సమీర్ ఆటోలో నిత్యం విటుల వద్దకు పంపించేంది. ఇలా, ఆరు నెలలుగా నరకయాతన అనుభవిస్తున్న బాలిక.. రోజు ఆటోలో వెళ్లేటప్పుడు ఓ పోలీసుస్టేషన్‌ను చూసేది. ఈ క్రమంలో శుక్రవారం ఆటోలో నుంచి దూకి పోలీసుస్టేషన్‌లోకి పరుగుతీసి తనకు జరిగిన అన్యాయాన్ని పోలీసులకు చెప్పి సాయం కోరింది. బాలిక ఇచ్చిన సమాచారం మేరకు మురాద్‌నగర్‌లోని షహనాజ్ ఫాతిమా స్థావరంపై దాడి చేసిన పోలీసులు అక్కడ పశ్చిమ బెంగాల్‌కు చెందిన ముగ్గురు మహిళలను గుర్తించారు. వారితోనూ బలవంతంగా వ్యభిచారం చేయిస్తున్నట్టు గుర్తించారు. ఇక, హాజిరా, ఫాతిమా, సమీర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. రూప, హైదరాబాద్‌కు చెందిన సర్వర్ కోసం గాలిస్తున్నారు. బాధిత బాలికను సంరక్షణ కేంద్రానికి తరలించారు. బాలిక తల్లిదండ్రులను సంప్రదించేందుకు బంగ్లాదేశ్ రాయబార కార్యాలయం ద్వారా ప్రయత్నిస్తున్నారు. కాగా, హైదరాబాద్, పాతబస్తీ ప్రాంతంలో వ్యభిచారం చేస్తున్న వారిలో వందలాది మంది బంగ్లాదేశీ మహిళలతోపాటు బెంగాల్ మహిళలు ఉన్నట్టు సమాచారం ఉందని పోలీసులు చెబుతున్నారు.

## దిర్శించర్లలో నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షా శిబిరం



**నమస్తే హైదరాబాద్ :** నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దిర్శించర్ల గ్రామపంచాయతీ ఆఫీస్ లో ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని క్లబ్ అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు మరియు అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు కూడా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ప్రజల విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బంగారు స్వాతి, హాస్పిటల్ మేనేజ్మెంట్ బృందం వీరేంద్ర చారి క్లబ్ జిల్లా చైర్ పర్సన్ చల్లా ప్రభాకర్ రెడ్డి ఉపాధ్యక్షులు కీత కనకయ్య గ్యాట్ మెంబర్ చిత్రం విశ్వనాథ్, క్లబ్ సభ్యులు గంధం శావయ్య, తుమ్మలూరి సైదిరెడ్డి గ్రామపంచాయతీ సెక్రెటరీ మరియు సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులుపాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజానికి తల్లిపాలు దోహదం



**నమస్తే హైదరాబాద్ :** ఆగస్టు1 నుండి 7 తేదీ.వరకు జరగనున్న ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు మండల కేంద్రంలో బెల్లంకొండ సెక్టర్ బెల్లంకొండ గ్రామంలో గురువారం నిర్వహించారు. ఈ వారోత్సవాలు ఆగస్టు 1 నుండి 7వ.తేదీ వరకు జరుగుతాయని అంగన్వాడీ టీచర్ ఆశ తెలిపారు.ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ ఆశ మాట్లాడుతూ గర్భవతులకు బాలింతలకు తల్లిపాల యొక్క ఆవశ్యకత గురించి బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించాలని సూచించారు.ముర్రుపాలల్లో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉ ంటుందని పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని సూచించారు. తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు.తల్లిపాలు ఇవ్వకపోవడం వలన కలిగే నష్టాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## ఏవన్ బ్లడ్ డొనేషన్ ఆధ్వర్యంలో మరోసారి రక్తదానం



**నమస్తే హైదరాబాద్ :** రక్తదానం ప్రాణదానంతో సమానం అని ఏ వన్ బ్లడ్ డొనేషన్ అధ్యక్షుడు నజీర్ గారు అన్నారు. ఈరోజు జగయ్య పేట కొడాలి సుబ్బారావు సూపర్ స్పెషలిటీ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న జగ్గయ్యపేట మండలం అగురారం గ్రామనికి చెందిన జీ సీతమ్మ గర్భసంచి ఆపరేషన్ నిమిత్తం ఒక ప్యాకెట్ ఓ పాజిటివ్ అవసరం పడగా వారు ఏ వన్ బ్లడ్ డొనేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నజీర్ ను సంప్రదించగా వారు స్పందించి వారి గ్రూపులో సభ్యులైనటువంటి బొలిశెట్టి సుధీర్ కుమార్ కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా సుధీర్ కుమార్ లకు ఫోన్ చేయగా మేమిస్తామని ముందుకు రావడం తో రక్తదానం చేయించినట్లు తెలిపారు. నజీర్ మాట్లాడుతూ ప్రమాదం లో గాయపడిన వారికీ ఆపదలో ఉన్న వారికీ చాలా మందితో రక్తదానం చేఇంచి ప్రాణదాతగా నిలిచామన్నారు. బ్లెడ్ అవసరం ఉన్న వాళ్ళు ఎవరైనా సరే తనకు కు 9989197468 ఫోన్ చేసిన సంప్రదించిన తనవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏ వన్ బ్లెడ్ డొనేషన్ అధ్యక్షులు నజీర్ గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జూరాల ప్రాజెక్టుపై రెండు గంటల పాటు నిలిచిన రాకపోకలు

అమరచింత, ఆగస్టు 10 జూరాల ప్రాజెక్టుపై రెండు గంటలకు పైగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఎక్కడి వాహనాలు అక్కడ నిలిచి పోయాయి. ఉదయం ఐదు గంటలకే క్రేన్ సహాయంతో ఎగువ జూరాల జల విద్యుత్ ప్రాజెక్టు గేట్లను ఎత్తే పనులు చేపట్టడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఉదయం 5 గంటల నుంచి సుమారు 8 గంటల వరకు దాదాపు రెండు గంటలకు పైగా క్రేన్ సహాయంతో గేట్లను ఎత్తినట్లు సమాచారం. దీంతో గద్వాల, ఆత్మకూర్, మక్తల్ ప్రాంతాలకు వెళ్లే వాహ నాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పనులు ముగిసిన వెంటనే క్రేన్ను అక్కడి నుంచి తరలించడంతో వాహనాలు ముందుకు సాగాయి. రాఖీ పండుగకు వచ్చిన ప్రజలు తిరిగి స్వగ్రామాలకు వెళ్లే వాహనాలతో పాటు ఆదివారం కావడంతో పర్యాటకులు సైతం ప్రాజెక్టుపై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## బిజెపి పార్టీ కార్యాలయంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు



**నమస్తే హైదరాబాద్ :** నల్లగొండ జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో వరకల శ్రీనివాస్ అధ్యక్షతన జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి జాతీయ చేనేత దినోత్సవాన్ని ఉద్దేశించి వారు ఇలా అన్నారు

ఆగస్టు7 భారత స్వాతంత్ర్యో ద్యమంలో ప్రధాన భూమిక పోషించి, స్వాతంత్ర్య సముపార్జనకు ఒక సాధనంగా నిలిచింది పద్మశాలీనుద్దేశించి వారు మాట్లాడుతూ గాంధీ జీ సైతం రాట్నంపై నూలు వడికేందుకు అత్యంత ప్రాధాన్యతనిచ్చారని అంతటి ప్రాధాన్యత కలిగిన చేనేత రంగానికి ప్రత్యేకంగా ఒకరోజు ఉండాలన్న ఉద్దేశంతో భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు జాతీయ చేనేత దినోత్సవాన్ని ఏర్పాటు చేశారన్నారు. 2017 ఆగస్టు 7న చెన్నైలో జరిగిన కార్యక్రమంలో ప్రస్తుత భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మొదటి చేనేత దినోత్సవాన్ని ప్రా రంభించారని, ఈ సందర్భంగా జాతీయ భారత చేనేత లోగోను ఆవిష్కరించి, ఆగస్టు ఏడో తేదీని జాతీయ చేనేత దినోత్సవంగా ప్రకటించి నిర్వహి స్తున్నట్లు చెప్పారు. అనంతరం చేనేత ప్రతిజ్ఞను చేసి అర్హులైన ప్రతి చేనేత కళాకారులకి చుట్టు పండు పథకం కింద అందరికీ అందించాలని జిఓ టాక్ లేని వారికి వెంటనే ఇప్పించాలని కోరడం జరిగింది అలాగే గుంట మగ్గం చీరలు తయారు చేసే వారందరూ ఎంతో ఇబ్బంది గురవుతున్నారని వారికి వెంటనే స్టాండ్ మొగ్గలు ఇప్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీరులు చంద్రశేఖర్ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం జిల్లా జనరల్ సెక్రెటరీ పోతేపాక లింగస్వామి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్ నల్లగొండ పట్టణ టూ టౌన్ అధ్యక్షులు మిర్యాల వెంకటేశం నల్లగొండ జిల్లా ఓబీసీ మోర్చా జనరల్ సెక్రెటరీ తీరందాస్ కనకయ్య తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు తల్లిదండ్రుల శ్రమను గుర్తించి బాగా చదువుకోవాలి

### చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు





**నమస్తే హైదరాబాద్ :** విద్యార్థులు తల్లిదండ్రుల శ్రమను గుర్తించి బాగా చదువుకొని, జీవితంలో ఉన్నత స్థానాలను సాధించాలని పీ సీ సీ డెలిగేట్ , కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు లు అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని ఎన్ ఆర్ ఎస్ కాలేజ్ బాయ్స్ క్యాంపస్ లో జరిగిన ఫ్రెషర్స్ పార్టీ లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ చాలా కీలకమని, ఈ దశలోనే వారి తదుపరి జీవితానికి పునాది ఏర్పడుతుందని అన్నారు. ఈ సమయంలోనే విద్యార్థులు క్రమశిక్షణ తో ఉండి, మంచి ఫలితాలను సాధించాలన్నారు. కుటుంబంలో ఒక్కరు ఉన్నత స్థాయిలో వుంటే ఆ కుటుంబంలో 3 తరాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్థిరపడతారనిని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం వారి తల్లిదండ్రులు పడే కష్టాలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు బాగా చదువుకోవాలన్నారు. సీనియర్ విద్యార్థులు, జూనియర్ విద్యార్థులతో స్నేహ పూర్వకంగా మెలగాలని కోరారు. మంచి ఆశయంతో ఎన్ ఆర్ ఎస్ జూనియర్ కళాశాల ను స్తాపించారని, కాలేజ్ లో విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలూ కల్పిస్తున్నారన్నారని, వాటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు డేగ శ్రీధర్, కంభంపాటి శ్రీనివాస్, పిడతల శ్రీనివాస్, అకడమిక్ అడ్వైజర్ మైనం రామయ్య, ప్రిన్సిపాల్ వేణుగోపాల్ రావు, వైస్ ప్రిన్సిపాల్ జీ వీ తదితరులు పాల్గొన్నారు.

## ఆహార భద్రత చట్టాన్ని సూర్యాపేట జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలి

### రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి





**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లాలో ఆహార భద్రత చట్టాన్ని ఇంకా పటిష్టంగా అమలు చేయాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోల్ శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లాలో ఫుడ్ కమిషన్ పర్యటన సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవార్ అదనపు కలెక్టర్ పి రాంబాబుతో కలిసి సమీక్షించారు. సూర్యాపేట జిల్లాలో ఆరోగ్యం, స్కూల్స్, హాస్టల్స్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ఇక్కడ ఆహార భద్రత చట్టాన్ని బాగా అమలు చేస్తున్నారని, ఇలాగే ఇతర జిల్లాల్లో అమలు చేస్తే తెలంగాణ ఆహార భద్రత చట్టం పూర్తిగా అమలు చేసిన వారం అవుతామని పేదరికం పోవాలంటే చదువు ముఖ్యమని అన్నారు. రేషన్ షాపులలో డీలర్లు వేయింగ్ విషయంలో ఇబ్బందులు వస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అంగన్వాడీ కేంద్రాలలో ఎగ్స్, పాలు, బాలామృతం, ఆట వస్తువులు సక్రమంగా సరఫరా చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవార్ మాట్లాడుతూ హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలలో రెసిడెన్షియల్ స్కూళ్లలో పూర్తిస్థాయిలో ఆహార భద్రత చట్టాన్ని అమలు చేస్తున్నామని ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహారం అందించడం జరుగుతున్నదని అంగన్వాడి కేంద్రాల్లో, గుడ్లు, పాలు, బాలామృతం సక్రమ సరఫరా అమలు చేస్తామని స్కూల్స్ రెసిడెన్షియల్ హాస్టల్స్ లో హిమోగ్లోబిన్ పర్సంటేజ్ తదితర పరీక్షలు చేయించడం జరుగుతుందని తెలిపారు. తదుపరి ఫుడ్ కమిషన్ చైర్మన్ ను కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించారు. ఈ సమీక్ష సమావేశానికి ఫుడ్ కమిషన్ సభ్యులు ఆనంద్, శారద, భారతి, జ్యోతి, డిఆర్ డి ఏ పి డి వి వి. అప్పారావు సంక్షేమ శాఖల అధికారులు దయానందరాణి, శంకర్ నాయక్, శ్రీనివాస్ నాయక్, హెడ్మాస్టర్లు, హాస్టల్ సంక్షేమ అధికారులు తదితరులు హాజరయ్యారు.

## నో టెన్షన్.. ఇకపై ఆ ప్రాంతాల్లోనూ ఓయో రూమ్స్..




ఓయో రూమ్స్.. అతితక్కువ కాలంలో ఎక్కువ పాపులర్ అయ్యింది. నగరాల్లో రూమ్స్ కావాలంటే ఫస్ట్ చూసేది ఓయో రూమ్స్. చిన్న చిన్న పట్టణాలకు సైతం ఓయో విస్తరించింది. అందుబాటులో రేట్లు ఉండడం కూడా ప్రజలు ఆకర్షితులు అవడానికి ప్రధాన కారణమని చెప్పొచ్చు. ఇప్పుడిది అడవుల వరకు విస్తరించనుంది. అవును హోమ్ హట్స్ ఏర్పాటు చేయనుంది. దీనికి సంబంధించి ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. ఆంధ్రప్రదేశ్‌లోని గిరిజన ప్రాంతాల్లో హోమ్‌స్టే, హోమ్ హట్స్ నిర్మించనుంది. పర్యాటకులకు గ్రామీణ జీవితం యొక్క అసలైన ఫీల్ అందించడం, గిరిజన కుటుంబాలకు కొత్త సంపాదన అవకాశాలను సృష్టించడం దీని ఉద్దేశ్యం. గిరిజన వర్గాలలో స్థిరమైన అభివృద్ధి, ఆర్థిక సహకారాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో పెద్ద ఎత్తున ప్రయత్నాలలో ఈ ఒప్పందం భాగం.కాఫీ సాగుకు ప్రోత్సాహంకాఫీ ప్రాసెసింగ్ యూనిట్ లో మౌలిక సదుపాయాల కల్పనకు టాటా కంపెనీ ముందుకొచ్చింది. అంతేకాకుండా పాడేరు ఐటీడీఏతో ఐటీసీ ఒప్పందం చేసుకుంది. దీని కింద 1,600 హెక్టార్ల భూమిలో కాఫీని సాగు చేస్తారు. ఇప్పటికే 4,010 హెక్టార్ల భూమిలో కాఫీ సాగు జరుగుతోంది. గిరిజన ప్రాంతాల్లో కాఫీ సాగును ప్రోత్సహించడానికి, ముఖ్యంగా అధిక నాణ్యత, స్థిరమైన వ్యవసాయ పద్ధతులపై దృష్టి సారించడానికి కాఫీ బోర్డు ఈ ఒప్పందం కుదుర్చుకుంది.గిరిజన మహిళలకు అండగా..గిరిజన మహిళలకు సాయం చేయడానికి ఈజీ మార్ట్ ముందుకొచ్చింది. గిరిజన ప్రాంతాల్లో మహిళలు తయారుచేసిన స్థానిక ఉత్పత్తులను మార్కెంటింగ్ చేయనుంది. అటు ఈక్విప్ సంస్థ ఐటీడీఏతో ఓ ఒప్పందం చేసుకుంది. గిరిజన గ్రామాల్లో సుపు సాగును ప్రోత్సహించనుంది. ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయడం, మార్కెటింగ్, మౌలిక సదుపాయాలను సృష్టించడం జరుగుతుంది.గిరిజన టూరిజం సర్క్యూట్ అభివృద్ధిఐటీడీఏతో కలిసి ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్.. గిరిజన మహిళా సంఘాలు తయారు చేసే కాలానుగుణ అటవీ ఉ త్పత్తులను ప్రమోట్ చేయడానికి ముందుకొచ్చింది. అదే సమయంలో ది ఛేంజ్ సొసైటీ గిరిజన విద్యార్థులకు మంచి విద్యతో పాటు నైతిక విద్య పెంపొందించేలా ఒప్పందం కుదుర్చుకుంది. దీనితో పాటు సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి, గ్రామీణ మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేయడానికి, దీర్ఘకాలిక స్థిరమైన జీవనోపాధి నమూనాలను సృష్టించడానికి అనేక ఒప్పందాలు జరిగాయి. ఏపీ టూరిజం శాఖ కూడా గిరిజన పర్యాటక సర్క్యూట్‌లను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించింది. తద్వారా రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలలో ఉపాధి పెరుగడంతో పాటు సమగ్ర అభివృద్ధి జరుగుతుంది.

# ట్యాపింగ్ కేసులో కవితను విచారించాలి



నేను నోటీసులు ఇస్తూ పోతే కేసీఆర్, కేటీఆర్ జీవితాంతం జైల్లోనే ఉంటారు: బండి సంజయ్కరీంనగర్, ఆగస్టు 10ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ కూతురు కవితను విచారించాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ట్యాపింగ్ జరిగిందని స్వయంగా కవితనే చెప్పారని అన్నారు. శనివారం కరీంనగర్‌లో సంజయ్ విలేకరులతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ జరిగిందని తాను దేవుడి సాక్షిగా ప్రమాణం చేసేందుకు సిద్ధమని అన్నారు. ట్యాపింగ్ చేయలేదని కుటుంబ సభ్యులతో కలిసి గుడిలో ప్రమాణం చేసే దమ్ముందా..? అని కేటీఆర్‌కు సవాల్ విసిరారు. ఫోన్ ట్యాపింగ్ జరగలేదని హరీశ్‌రావు కూడా ప్రమాణం చేయాలని డిమాండ్ చేశారు. కేటీఆర్ ఇచ్చే లీగల్ నోటీసులకు భయపడే ప్రసక్తే లేదని సంజయ్ తేల్చి చెప్పారు. రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేక లీగల్ నోటీసులతో బెదిరించాలనుకుంటున్నారని తెలిపారు. తాను నోటీసులు ఇస్తూ పోతే తండ్రీ కొడుకులిద్దరూ జీవితాంతం జైలులోనే ఉంటారని అన్నారు. కేసీఆర్ చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశామని రాధాకిషన్‌రావు వాంగ్మూలం ఇచ్చారని సంజయ్ చెప్పారు. టెలికం రెగ్యులేటరీ అథారిటీ నిబంధనలను ఉల్లంఘించి కేసీఆర్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేసిందని ఆరోపించారు. కేంద్ర హోం శాఖకు కేసీఆర్ తప్పుడు సమాచారమిచ్చి ఎస్ఐబీ చీఫ్‌గా ప్రభాకర్‌రావును నియమించారని తెలిపారు. మావోయిస్టుల పేరు చెప్పి రాజకీయ ప్రముఖులు, సినీ తారలు, వ్యాపారుల ఫోన్లను ట్యాప్ చేశారని.. ఆ డేటాతో బ్లాక్ మెయిల్ చేసి వసూళ్లకు పాల్పడ్డారని సంజయ్ మండిపడ్డారు. ఆ డబ్బుల లావాదేవీలు వెలుగులోకి రావాలంటే ఈడీ విచారణతోనే సాధ్యమవుతుందని అన్నారు. జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేసినట్లు సిట్ ఆధారాలతో సహా వెల్లడించిందని చెప్పారు. జడ్జీలను పిలిచి స్టేట్‌మెంట్ రికార్డు చేసే అధికారం సిట్‌కు ఉందా..? అని ప్రశ్నించారు. సిట్ పరిధి పరిమితమైందని తెలిపారు.ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రుల ఫోన్లను గత ప్రభుత్వం ట్యాప్ చేసిందని అన్నారు. ఆ ఆధారాలు సిట్ వద్ద ఉన్నాయని, అలాంటప్పుడు సీఎంకు నోటీసులిచ్చి విచారణకు రమ్మని ఆదేశించే సాహసం సిట్ చేయగలదా..? అని ప్రశ్నించారు. కేంద్ర సంస్థలు నేరుగా ఈ అంశంపై విచారణ జరిపే అవకాశం లేదన్నారు. అందుకే తాము సీబీఐ విచారణకు డిమాండ్ చేస్తున్నామని అన్నారు. సిట్ అధికారులపై నమ్మకం ఉంది కాని, రాష్ట్ర ప్రభుత్వంపై నమ్మకం లేదన్నారు. కేంద్ర హోం శాఖ నిబంధనల ప్రకారం ఫోన్ ట్యాపింగ్‌కు సబంధించి సేకరించిన డేటాను ఏటా జనవరి, జూన్‌లో ధ్వంసం చేయాలని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం ఏళ్ల తరబడి వేలాది మంది ఫోన్లను ట్యాప్ చేసి ఆ డేటాను భద్రపరచుకుందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోయాక నవంబరు, డిసెంబరు నెలల్లో ఆ డేటాను ధ్వంసం చేసిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు సిగ్గు, శరం, రోషం ఉంటే ఆ పార్టీని వదిలి బయటకు రావాలన్నారు. ఆనాడు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సహా అందరి ఫోన్లు ట్యాప్ చేశారని సంజయ్ మండిపడ్డారు.

విద్యుత్ కమిషన్ నివేదిక ఏమైంది..?

బీఆర్ఎస్ పదేళ్ల అవినీతికి కాంగ్రెస్ ప్రభుత్వం రక్షగా నిలుస్తోందని సంజయ్ విమర్శించారు. ఒకరికొకరు అవినీతి, దోపిడీలకు రక్షగా నిలుస్తూ ప్రజలను వంచిస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను క్యాబినెట్‌లో చర్చించిన రేవంత్ ప్రభుత్వం.. విద్యుత్ కొనుగోళ్ల కమిషన్ నివేదికను క్యాబినెట్‌లో ఎందుకు చర్చించలేదన్నారు. పెద్దఎత్తున వాటాలు ముట్టినందునే కమిషన్ నివేదిక గురించి పెదవి విప్పడం లేదని మండిపడ్డారు. కాళేశ్వరం అవినీతిపై ఎన్డీఎసఏ, విజిలెన్స్, జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికలు ఇచ్చాయన్నారు. దీనిపై క్యాబినెట్‌లో చర్చ కూడా జరిగిందని, ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అసెంబ్లీ పేరుతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.

# అంతు పట్టని గువ్వల వ్యూహం

నాగర్‌కర్నూల్, ఆగస్టు 10 అచ్చంపేట నియోజకవర్గంలో చోటు చేసుకుంటున్న రాజకీయాలు అనేక ఆసక్తికర పరిణామాలకు దా రి తీస్తున్నాయి. రెండుసార్లు ఎమ్మెల్యేగా, బీఆర్ ఎస్ ప్రభుత్వంలో ప్రభుత్వ విప్‌గా కొనసాగిన గువ్వల బాలరాజు అనూహ్యంగా పార్టీ మారడం పట్ల అనేక రాజకీయ విశ్లేషణలు చోటు చేసు కుంటున్నాయి. పార్టీని మారే క్రమంలో కేసీఆర్, కేటీఆర్‌లను ఉద్దేశించి గువ్వల బాలరాజు చేసిన వ్యాఖ్యలు కూడా రాజకీయ వర్గాల్లో దుమారం రేపుతున్నాయి. మోయినాబాద్ ఫామ్‌హౌజ్ ఘటనలో తనను పావుగా వాడుకున్నారని, కేసీఆర్ పాలమూరు నుంచి ఎంపీగా నిలబడిన క్రమంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానం నుంచి తనకు టికెట్ కేటాయించారు. కానీ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో తన గెలుపునకు ఎలాంటి చొరవ చూపకుండా రాజకీయంగా భ్రష్టు పట్టించారని గువ్వల బాలరాజు దుయ్యబట్టడం గమనార్హం.

గువ్వల అసలు వ్యూహమేమిటో?

భారత రాష్ట్ర సమితిలో కేసీఆర్‌కు అత్యంత సన్నిహితంగా ఉన్న గువ్వల బాలరాజు ఆకస్మికంగా ఆ పార్టీని వీడడం అనేక రాజకీయ విశ్లేషణలకు తావిస్తోంది. మరో మూడేళ్ల దాకా అసెంబ్లీ, పార్ల మెంట్‌కు ఎన్నికలు వచ్చే పరిస్థితి లేదు. రాజకీయం గా కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు తెలంగాణలో బలమైన క్యాడర్‌ను కలిగి ఉన్నాయి. ఈ క్రమంలో గువ్వల బాలరాజు రెండు పార్టీలను కాదని కమలం గూటికీ చేరడం ఆసక్తిని రేకెత్తిస్తోంది. మోయినాబాద్ ఫామ్ హౌజ్‌లో ఎమ్మెల్యేల కొనుగోలు ఎపిసోడ్‌లో గువ్వల బాలరాజు బీజేపీని ప్రధాన ముద్దాయిగా పేర్కొన్నా రు. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో గువ్వల బాలరాజుతోపాటు కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి కూడా కీలకంగా కన్పించారు. రాష్ట్రం లో ప్రభుత్వం మారిన తర్వాత ఈ వ్యవహారం కొంతకాలం పాటు వెనక పడింది. కేంద్రంలో తిరిగి బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎవరైతే తెలంగాణలో ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంపై భారతీయ జనతా పార్టీలో కీలకంగా సంస్థాగత వ్యవహారాలు చూసే బీఎస్.సంతోష్ పట్ల ఉదాసీనంగా వ్యవహరించడంపై అమిత్‌షాతో సహా కేంద్ర నాయకత్వం రాష్ట్ర ఇన్‌చార్జ్‌లు, అ?ధ్యక్షులపై సీరియస్ అయినట్లు సమాచారం. ఈ క్రమంలోనే గువ్వల బాలరాజు బీజేపీలో చేరే అంశం మొదలైందని మొత్తం ఘటనలో మిగతా వారందరినీ పార్టీలో చేర్చుకునేందుకు అత్యున్నత స్థాయిలో ప్రయత్నాలు జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.

అచ్చంపేట బీఆర్ఎస్ ఇన్‌చార్జ్‌గా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్..?

గువ్వల బాలరాజు బీజేపీలో చేరిన అచ్చంపేట నియోజకవర్గంలో బలమైన నేతను రంగంలోకి దించే క్రమంలో బీఆర్ఎస్ దిద్దుబాటు చర్యలను చేపట్టింది. గువ్వల బాలరాజు పార్టీని వీడనున్నారనే క్రమంలో వచ్చిన వార్తల నేపథ్యంలో దిద్దుబాటు చర్యలను చేపట్టిన బీఆర్ఎస్ గత నాలుగు రోజుల నుంచి అచ్చంపేటలో ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ నేతలందరినీ రంగంలోకి దించింది. నియోజకవర్గంలో బలమైన క్యాడర్ గువ్వల బాలరాజు వెంట వెళ్లకుండా ఆ పార్టీ నియంత్రించగలిగింది. ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానమైన అచ్చంపేటకు గువ్వల బాలరాజు పార్టీ వీడిన తర్వాత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను నియమించాలనే అంశంలో ఆ పార్టీలో ఏకాభిప్రాయం కుదిరింది. అచ్చంపేట నియోజకవర్గంతో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు అనుబంధం ఉంది. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తల్లి ప్రేమమ్మ, తండ్రి సవారన్న ప్రభుత్వ టీచర్లుగా అమ్రాబాద్ మండలంలో దాదాపు 20 ఏళ్ల పాటు పని చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రాథమిక విద్యాభ్యాసం 5వ తరగతి వరకు వెంకటేశ్వర్లబావిలో, 6 నుంచి 7వ తరగతి వరకు నడింపల్లిలో కొనసాగింది. అచ్చంపేట నియోజకవర్గంలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు బలమైన అనుబంధం ఉండడంతో బీఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను అచ్చంపేట ఇన్‌చార్జిగా నియమించాలని దాదాపు నిర్ణయించింది. అధికారికమైన ప్రకటన వెలువడాల్సి ఉ ంది.

మాజీ మంత్రి రాములుకు నాకు విబేధాలు అంటగట్టారు

బీజేపీలో చేరే క్రమంలో అనేక వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బీఆర్ఎస్ అధిష్ఠానం మాజీ మంత్రి రాములు, తన మధ్యన కూడా అఘాతాన్ని సృష్టించి రాజకీయంగా ప్రయోజనం పొందాలని చూసిందని ఆరోపణ చేశారు. వాస్తవానికి ఇరువురి మధ్య ఎలాంటి అపోహాలు లేవని, బీఆర్ఎస్‌లో కొనసాగుతున్న నేతల మధ్య పరస్పర అఘాతం సృష్టించి రాజకీయంగా లబ్ధి పొందాలనే యోచన బీఆర్ఎస్ అధిష్ఠానానికి ఉందని గువ్వల బాలరాజు బాహాటంగా పేర్కొన్నారు. ఈ అంశం రాష్ట్ర వ్యాప్తంగా సోషల్ మీడియాలో వైరల్ అయింది.

# ఎందుకు కన్నావమ్మా.. ఏడాదిలోపే రెండో బిడ్డను విక్రయించిన తల్లి..

కన్నబిడ్డలనే కూరగాయలు అమ్మినట్లు అమ్మేస్తుంది. ఆనక కొనుగోలు చేసిన వారితో గొడవ పడుతుంది. చివరకూ పోలీసుల వద్దకు చేరి పంచాయితీ పెడుతుంది. ఈ కన్న తల్లి వ్యవహారం వివాదాస్పదంగా మారడంతో పోలీసులు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు. వివరాల ప్రకారం.. బాపట్లలోని ఇందిరా నగర్ కాలనీకి చెందిన వెంకటేశ్వరమ్మ ఒక వ్యక్తితో సహజీవనం చేస్తోంది. వీరికి రెడు నెలల కిందట ఒక పాప పుట్టింది. అయితే ఆ పాపను లక్షన్నర రూపాయలకు క్రిష్ణా జిల్లా కోడూరుకు చెందిన అద్దెపల్లి గీతకు విక్రయించారు. గీతకు పిల్లలు లేకపోవడంతో బిడ్డను కొనుగోలు చేసింది. అయితే వెంకటేశ్వరమ్మ వద్ద నుండి గీత వద్దకు పాప చేరడానికి నలుగురైదుగురు మద్యవర్తులు పనిచేశారు. లక్షన్నర రూపాయలకు వెంకటేశ్వరమ్మ ఒప్పుకొని బిడ్డను ఇస్తే ఆమెకు అరవై వేల రూపాయలు మాత్రమే దక్కింది.

దీంతో ఆమె మధ్యవర్తులతో గొడవకు దిగింది. అంతేకాకుండా బిడ్డను కొనుగోలు చేసిన గీతతోనూ ఘర్షణ పడింది. ఆ తర్వాత తన బిడ్డ సంగతి తేల్చాలంటూ రేపల్లే పోలీసులను ఆశ్రయించింది. రంగంలోని దిగిన పోలీసులు పాపను తీసుకొని బాపట్ల జిల్లా అధికారులకు సమాచారం ఇచ్చారు. పాపను బాల సదన్ కు చేర్చారు. వెంకటేశ్వరమ్మను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

పాపను విక్రయించే క్రమంలో బాపట్లకు చెందిన నూర్, జానీ, నగరం మండలం ప్రజ్నంకు చెందిన ఏడుకొండలు, అవనిగడ్డకు చెందిన లక్ష్మీ మధ్యవర్తులుగా వ్యవహరించినట్లు పోలీసులకు విచారణలో తేలింది. వీరంతా తొంభై వేల రూపాయలు పంచుకొని అరవై వేల రూపాయలను మాత్రం వెంకటేశ్వరమ్మకు ఇచ్చారు. దీంతో వెంకటేశ్వరమ్మ వారితో ఘర్షణ పడినట్లు గుర్తించారు.

అయితే.. వెంకటేశ్వరమ్మ గత ఏడాది అక్టోబర్ సమయంలోనే ఇదే విధంగా తన మొదటి బిడ్డ బాబును నెల్లూరు జిల్లా కావలికి చెందిన దంపతులకు విక్రయించింది. రెండు నెలల తర్వాత తన బిడ్డను తనకు ఇవ్వాలంటూ వారితో గొడవ పడటమే




కాకుండా పోలీసులకు ఫిర్యాదు చేసింది.

పోలీసులు దర్యాప్తులో మగ బిడ్డను వెంకటేశ్వరమ్మే విక్రయించినట్లు గుర్తించారు. అప్పుడు కేసు నమోదు చేసిన పోలీసులు కొంతకాలం తర్వాత మగ బిడ్డను వెంకటేశ్వరమ్మకే ఇచ్చేశారు. ఆ బిడ్డ ప్రస్తుతం ఆమె సహజీవనం చేస్తున్న వ్యక్తి వద్దే ఉన్నట్లు పోలీసుల విచారణలో తేలింది.

అయితే వెంకటేశ్వరమ్మ ఎందుకు శిశువులను విక్రయిస్తుందన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. బిడ్డలను కన్న రెండు నెలల్లోపే విక్రయించడంపై ఆరా తీస్తున్నారు. వీరికి సహకరించిన వారందరిపై కేసులు నమోదు చేసేందుకు బాపట్ల పోలీసులు సిద్ధమయ్యారు.

# మరో 5 రోజుల్లోనే ఉచిత ప్రయాణం..



అమరావతి, ఆగస్ట్ 10: మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం ఆగస్టు 15 నుంచి అమలులోకి రానుంది. ఇప్పటికే ఈ పథకం ప్రారంభోత్సవానికి కూటమి సర్కార్ ముమ్మర ఏర్పాట్లు చేస్తుంది. ఏపీఎస్ఆర్టీసీకి చెందిన అన్ని బస్సుల్లో దాదాపు 74 శాతం ఈ పథకం కిందకు తీసుకురానున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం 11,449 బస్సులు ఉన్నాయి. ఉచిత ప్రయాణం అమలుకు ఐదు రకాల బస్సులను ఎంపిక చేశారు. ఇవి దాదాపు 8,458 బస్సులు ఉన్నాయి. ఉచిత ప్రయాణం అమలులోకి వస్తే ఈ బస్సులో మహిళా ప్రయాణికులు ప్రయాణించవచ్చు. ఒకవేళ రద్దీ పెరిగితే రద్దీకి తగినట్లుగా తగిన ఏర్పాట్లు చేసేందుకు ఆర్టీసీ అధికారులు సిద్ధంగా ఉన్నారు. మహిళల ఉచిత ప్రయాణ పథకానికి సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం 2 రోజుల్లో జారీ చేయనుంది. ఈ ఉత్తర్వుల్లో ఏయే బస్సుల్లో ఉచిత ప్రయాణంకి అనుమతి ఉ ంటుంది, గుర్తింపు కార్డులుగా వేటిని ఉపయోగించవచ్చు అనే పలు విషయాలు వెల్లడిస్తారు. ఇక సీఎం చంద్రబాబు చేతుల మీదగా ఆగస్టు 15న ఈ పథకాన్ని మంగళగిరిలో ప్రారంభించనున్నట్లు సమాచారం. ఉదయం స్వాతంత్ర్య దినోత్సవంలో సీఎం చంద్రబాబు పాల్గొని, అదే రోజు మధ్యాహ్నం తర్వాత ఈ పథకాన్ని ప్రారంభించే అవకాశం ఉంది. ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

ఆ బస్సులో ఉచిత ప్రయాణంకి నో ఛాన్స్..

ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో కొన్ని ఇంటర్‌స్టేట్ సర్వీసులుగా రాష్ట్రం నుంచి కర్ణాటక, తమిళనాడు, తెలంగాణల్లోని వివిధ ప్రాంతాలకు తిరుగుతున్నాయి. వీటిలో ఉచిత ప్రయాణంకి అవకాశం ఉండదు. అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పాడేరు, నంద్యాల జిల్లాలోని శ్రీశైలం ఘాట్లలో తిరిగే ఎక్స్‌ప్రెస్ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణంకి అనుమతి ఉండదు. వీటిలో ఉచిత ప్రయాణానికి అవకాశమిస్తే.. బస్సుల్లో రద్దీ ఎక్కువై, ఘాట్‌లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. నాన్‌స్టాప్ ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో కూడా ఉచిత ప్రయాణం ఉండదు.

మరో ఐదు రోజుల్లోనే ఈ పథకం ప్రారంభంకావల్సి ఉండగా.. ఆర్టీసీలో ఇప్పటికే డ్రైవర్ల కొరత ఉంది. దీనిని భర్తీ చేసేందుకు ప్రతి డిపోలో ఏ రోజుకారోజు తాత్కాలిక డ్రైవర్లు (ఆన్‌కాల్ డ్రైవర్ల) సంఖ్యను పెంచనున్నారు. ఆయా జిల్లాల ప్రజా రవాణాశాఖ అధికారులు ఆన్‌కాల్ డ్రైవర్లను ఎప్పటికప్పుడు తీసుకుంటున్నారు. మరికొన్ని డిపోల పరిధిలో కండక్టర్లు సైతం తక్కువగా ఉన్నారు. వీటిల్లో ఓడీ నిర్వహిస్తున్న కండక్టర్లకు ఓడీ రద్దు చేయనున్నారు. కొన్ని బస్టాండ్లలో నాన్‌స్టాప్ బస్సులకు టికెట్లు జారీచేసే కండక్టర్లకు బస్సుల్లో డ్యూటీలు వేయనున్నారు. కొద్దిరోజులు డబుల్ డ్యూటీలు చేయాలని డిపో మేనేజర్లు కండక్టర్లకు సూచించారు. ప్రస్తుత ప్రయాణికుల్లో 60 శాతం పురుషులు, 40 శాతం మహిళలు ఉంటున్నారు. అయితే ఉచిత ప్రయాణ పథకం అమల్లోకి వస్తే పురుషుల సంఖ్య 33 శాతానికి తగ్గి, మహిళల సంఖ్య 67 శాతానికి పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. పురుష ప్రయాణికులు తగ్గితే ఆర్టీసీకి ఏడాదికి రూ.288 కోట్ల నష్టం వచ్చే ఛాన్స్ ఉంది. మహిళా ప్రయాణికులకయ్యే ఛార్జీల విలువ ఏడాదికి రూ.1,453 కోట్లుగా లెక్కించారు. మొత్తంగా ఉచిత ప్రయాణ పథకం వల్ల ఆర్టీసీపై ప్రతి నెల దాదాపు రూ.162 కోట్ల చొప్పున ఏడాదికి రూ.1,942 కోట్ల భారం పడుతుంది. సీఎం చంద్రబాబు చేతుల మీదగా ఆగస్టు 15న మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకాన్ని మంగళగిరిలో ప్రారంభించనున్నారు. ఉ దయం స్వాతంత్ర్య దినోత్సవంలో సీఎం చంద్రబాబు పాల్గొని, అదే రోజు మధ్యాహ్నం తర్వాత ఈ పథకాన్ని ప్రారంభించే అవకాశం ఉంది. ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.





# భారీ వర్షం అలర్ట్.. జంట నగరాల్లో ఉ రుములు, మెరుపులతో కుండపోత..!

హైదరాబాద్, ఆగస్టు 10: హైదరాబాద్ జంట నగరాల్లో శనివారం రాత్రి కుండపోత వర్షం కురిసింది. రాత్రి 9.30 గంటల సయమంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం నగర వ్యాప్తంగా వాన బీభత్సం సృష్టించింది. రాత్రి 10 గంటలలోపు 11.75 సెంటీమీటర్ల వర్షం కురిసింది. చార్మినార్ వద్ద 10.63 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు చేసింది. గురువారం రాత్రి కూడా ఇదే మాదిరి నగరంలో వాన దంచికొట్టిన సంగతి తెలిసిందే. శుక్రవారం అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసినా.. రాత్రికి మాత్రం ఆకాశానికి చిల్లు పడిందేమోనన్న సందేహం కలిగేలా భీభత్సం సృష్టించింది.

ఖైరతాబాద్, ఆసిఫ్ నగర్, హయత్ నగర్, అంబర్ పేట్, ముషీరాబాద్, బహదూర్ పుర, సికింద్రాబాద్, బండ్లగూడ, సైదాబాద్, ఉప్పల్, అల్వాల్ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి.రెండు గంటలపాటు కురిసిన భారీ వర్షం కారణంగా దాదాపు అన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడ్డాయి. పంజాగుట్ట, అమీర్‌పేట్, ఎల్‌బీనగర్, కూకట్‌పల్లి, ఎస్ఆర్ నగర్, మియాపూర్, బేగంపేట్, లక్డీకాపూల్, ఖైరతాబాద్, హైటెక్ సిటీ, మాదాపూర్, మెహదీపట్నంలోని ప్రధాన రహదారులు మోకాళ్లలోతు వర్షపు నీటితో నిండిపోయాయి. మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లడంతో ప్రయాణికుల కష్టాలు మరింత తీవ్రమయ్యాయి. భారీ వర్షం ధాటికి రోడ్లన్నీ నీటితో నిండిపోయాయి. పెద్ద అంబర్‌పేట్ మొదలు నగరంలోని దాదాపు అన్ని రోడ్లపై భారీగా ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. రోడ్లపై నీటి నిల్వ ఉండటంతో నెమ్మదిగా వాహనాలు కదిలాయి. దీంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఏపీలో నేటి వాతావరణం ఇలా..

ఉత్తరకోస్తా, దక్షిణ ఒడిశాకు ఆనుకుని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మరో మూడు రోజుల్లో అల్పపీడనం ఏర్పడనుంది. దానికి ఒకరోజు ముందు అదే ప్రాంతంలో ఆవర్తనం ఆవరించే అవకాశం ఉంది. వీటి ప్రభావంతో కోస్తాలో వర్షాలు కురవనున్నాయి. ఆగస్టు 11 నుంచి 14వ తేదీ వరకు కోస్తాలో అక్కడక్కడ భారీవర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. శనివారం కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన వర్షాలు కురిశాయి. ఆదివారం రాయలసీమలో అనేకచోట్ల, కోస్తాలో పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది.



# గట్ హెల్త్.. మన ఆరోగ్యం దీనిపైనే డిపెండ్ అవుతుంది..! నిర్లక్ష్యం చేశారో అంతే సంగతి..!

మనం తీసుకునే ఫుడ్ మన హెల్త్ పై చాలా ఎఫెక్ట్ చూపిస్తుంది. ముఖ్యంగా గట్ హెల్త్ బాగుంటేనే మిగతా ఆరోగ్య విషయాలు బాగుంటాయి. గట్ హెల్త్ అంటే కేవలం పేగుల ఆరోగ్యం మాత్రమే కాదు. ఇది మన డైజెస్టివ్ సిస్టమ్, ఇమ్యూనిటీ పవర్, మలబద్ధకం, గ్యాస్ లాంటి ప్రాబ్లమ్స్ లేకుండా ఉండడాన్ని సూచిస్తుంది.

గట్ హెల్త్ ఎందుకు ముఖ్యం..?

ప్రతి ఒక్కరిలో జీర్ణవ్యవస్థ ఒకేలా ఉండదు. కొందరికి కొన్ని ఫుడ్స్ పడతాయి. మరికొందరికి అవే ఫుడ్స్ ప్రాబ్లమ్స్ క్రియేట్ చేస్తాయి. అందుకే ఒకరి జీర్ణవ్యవస్థను మరొకరితో పోల్చడం కరెక్ట్ కాదు. మనం తీసుకునే ఫుడ్‌లో ఉండే న్యూట్రియెంట్స్ మన పేగులో ఉండే మంచి బ్యాక్టీరియా పెరగడానికి హెల్ప్ చేస్తాయి. ఒకవేళ రాంగ్ ఫుడ్స్ తీసుకుంటే మంచి బ్యాక్టీరియా సంఖ్య తగ్గి గట్ సంబంధిత ప్రాబ్లమ్స్ మొదలవుతాయి.

గట్ హెల్త్ బాలేదని తెలిపే సైన్స్

మీకు చిన్న పనులకే అలసట, నీరసం, చిరాకుగా ఉండటం, తక్కువగా తిన్నా కడుపు నిండినట్లు అనిపించడం లాంటివి ఉంటే.. అది మీ గట్ హెల్త్ సరిగా లేదని సూచించవచ్చు. మీ ఫిజికల్ హెల్త్ మీ గట్ హెల్త్ పైనే డిపెండ్ అవుతుంది. అందుకే హెల్త్‌ను కాపాడుకోవాలంటే గట్ హెల్త్‌కు బెనిఫిట్ చేసే ఫుడ్స్‌ను ఎక్కువగా తీసుకోవాలి. గట్ హెల్త్‌ను మెరుగుపరచే ముఖ్యమైన ఫుడ్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.



ఫైబర్ ఫుడ్స్

డైజెషన్ ఈజీగా జరగాలంటే ఫైబర్ చాలా అవసరం. ఇది కడుపు నిండిన ఫీలింగ్ ను ఇవ్వడమే కాకుండా.. ఉబ్బసం, మలబద్ధకం, గుండెల్లో మంట లాంటి సమస్యలను తగ్గిస్తుంది. పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు, తృణధాన్యాలు, గింజలు.. ఇవన్నీ ఫైబర్ ఎక్కువగా ఉండే ఫుడ్స్.

పులియబెట్టిన ఫుడ్స్

ఫెర్మెంట్ చేసిన ఫుడ్స్‌లో సహజంగా తయారయ్యే ప్రోబయాటిక్స్ చాలా ఎక్కువగా ఉంటాయి. ఇది బాడీలో మంచి బ్యాక్టీరియాను పెంచుతుంది. పెరుగు, మజ్జిగ, ఇడ్లీ పిండి, దోశ పిండి లాంటి ఫుడ్స్ మంచి బ్యాక్టీరియా పెరగడానికి సాయపడతాయి. ఇవి గట్ హెల్త్‌ను బాగా మెరుగుపరుస్తాయి.

# బాప్ రే.. ఉదయాన్నే నానబెట్టిన బాదం తింటే బంపర్ బెనిఫిట్స్.. లాభాలు తెలిస్తే



%బాదం ఆరోగ్యానికి చాలా మంచిదని భావిస్తారు. కానీ, వాటిని తినడానికి సమయం, సరైన పద్ధతి తెలుసుకోవటం తప్పనిసరి అంటున్నారు పోషకాహార నిపుణులు.. బాదం పప్పులు ఎప్పుడూ నానబెట్టిన తర్వాత, ఖాళీ కడుపుతో తినాలని సూచిస్తున్నారు. ఈ సమయంలో నోటి లోపల చాలా ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా ఉంటుంది. ఇది బాదంను జీర్ణం చేయడంలో, ప్రయోజనాన్ని పొందడంలో సహాయపడుతుంది. ఒక రోజులో 20 నుండి 30 గ్రాముల బాదం గింజలను తినవచ్చునని చెబుతున్నారు. ఉదయాన్నే బాదంపప్పులు తినటం వల్ల కలిగే ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం%ొ

బాదం పప్పు పోషకాలకు నిలయం. వీటిని తినడం వల్ల ఫైబర్, ప్రోటీన్, విటమిన్ %జు%, ఆరోగ్యకరమైన కొవ్వు, మెగ్నీషియం, మాంగనీస్, విటమిన్ %దీ%2, భాస్వరం, రాగి లభిస్తాయి. ఇవి మెదడు, కండరాలు, కడుపు మరియు గుండెకు ప్రయోజనకరంగా ఉంటాయి. బాదంలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. అవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడానికి పనిచేస్తాయి. ఈ ఒత్తిడి కణాలను దెబ్బతీస్తుంది. దాదాపు అన్ని దీర్ఘకాలిక వ్యాధుల అభివృద్ధిలో పాత్ర పోషిస్తుంది.

ఇది కొవ్వులో కరిగే విటమిన్, ఇది జుట్టు, చర్మం, కండరాలకు చాలా అవసరం. కణాల నిర్మాణానికి ఇది చాలా ముఖ్యం. చక్కెర పెరుగుదలను నియంత్రించడానికి ఇది ఒక గొప్ప మార్గం. ఇందులో ఫైబర్ ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర ఆకస్మికంగా పెరగకుండా నిరోధిస్తుంది. తరచుగా అధిక రక్తపోటు గుండెకు ప్రమాదకరం. ఇది గుండెపోటుకు కారణమవుతుంది . దీనిని నియంత్రించడానికి మెగ్నీషియం అవసరం. ఇది బాదంపప్పులలో సులభంగా లభిస్తుంది. కొలెస్ట్రాల్ గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. కానీ బాదం కొలెస్ట్రాల్‌ను తగ్గించే డ్రై ఫ్రూట్‌గా పరిగణించబడుతుంది. ఇది సిరల్లో అడ్డంకులు కలిగించదు. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. బాదం ఆకలి, బరువును కూడా నియంత్రిస్తుంది. దీనిలోని ఫైబర్, ప్రోటీన్ మొత్తం చాలా కాలం పాటు కడుపు నిండుగా ఉంచుతుంది. ఇది జీర్ణం కావడానికి సమయం పడుతుంది. అందువల్ల ఇది కోరికలను అరికట్టడంలో సహాయపడుతుంది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

# ఉదయాన్నే బొప్పాయి తింటున్నారా..? శరీరంలో జరిగేది తెలిస్తే..

ప్రతిరోజు ఉదయం లేవగానే బొప్పాయి పండు తింటే మీ లివర్ కు చాలా మంచిదని డాక్టర్లు చెబుతున్నారు. బొప్పాయి పండు మీ లివర్ ను డిటాక్సిఫై చేసేందుకు ఉపయోగపడుతుంది. మలబద్ధకంతో బాధపడుతున్నారు వారికి బొప్పాయి పండు ఒక వరం అనే చెప్పవచ్చు. బొప్పాయి పండు తింటే ఇందులోని ఫైబర్ వల్ల పేగుల్లో కదలికలు జరిగి మలబద్ధకం సమస్య తగ్గిపోతుంది. షుగర్ వ్యాధిగ్రస్తులు తినగలిగే పండ్లలో బొప్పాయి ఒకటి. బొప్పాయి పండులో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అందుకే డయాబెటిస్ ఉన్నవారు సైతం ఈ పండును తినవచ్చు. బొప్పాయి పండులో పెద్ద మొత్తంలో సాల్యుబుల్ ఫైబర్ ఉంటుంది. ఇది రక్తంలోని కొలెస్ట్రాల్ ను తొలగించడానికి ఉపయోగపడుతుంది. బొప్పాయిలో ఉండే ఫైబర్ మీ కొవ్వును కరిగించడానికి ఉపయోగపడుతుంది. బొప్పాయిలో ఉండే పొటాషియం రక్తంలో ఉండే సోడియం నిలువలను తగ్గిస్తుంది. ఇలా చేయడం ద్వారా బ్లడ్ ప్రెషర్ కంట్రోల్ అవుతుంది. బొప్పాయి పండును తినడం వల్ల థైరాయిడ్ సమస్య నుంచి బయటపడవచ్చు. ముఖ్యంగా హైపర్ థైరాయిడిజం తగ్గించుకునే అవకాశం లభిస్తుంది.

బొప్పాయి పండును మీరు తినడం వల్ల మోకాళ్ల నొప్పుల నుంచి కూడా బయటపడవచ్చు. ఎందుకంటే బొప్పాయిలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు మీ శరీరంలో వాపుని తగ్గిస్తాయి. తద్వారా నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎవరైతే మొలల వ్యాధితో బాధపడుతున్నారో వారికి బొప్పాయి పండు ఒక వరం. బొప్పాయిలో ఉండే ఫైబర్ మొలలను తగ్గించడానికి ఉపయోగపడుతుంది.

బొప్పాయి పండులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో బొప్పాయి తింటే జీర్ణక్రియకు ప్రయోజనకరంగా ఉంటుంది. అయితే కొందరూ బొప్పాయి ఖాళీ కడుపుతో తినొద్దని చెబుతారు. బొప్పాయిలో పపైన్ అనే ప్రత్యేక ఎంజైమ్ ఉంటుంది. ఇది కాలేయ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఈ పండులో ఎంజైమ్‌లు బీటా-కెరోటిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు కాలేయం ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. శరీరం డీటాక్స్ ప్రక్రియ ఉదయం పూట చాలా చురుగ్గా ఉంటుంది. బొప్పాయి ఈ ప్రక్రియలో సహాయపడుతుంది.

ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)బొప్పాయి పండును చాలా మంది ఇష్టపడతారు. ఎంతో రుచిగా ఉండే ఈ పండు ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అయితే చాలా మంది బొప్పాయి పండును ఇష్టపడతారు కానీ, దాని గింజలను పడేస్తారు. అయితే వాటి గింజలు కూడా ఆరోగ్యానికి చాలా ఉపయోగకరమైనవి. ఇవి సాధారణంగా తినకపోవచ్చు, కానీ అవి కొన్ని అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు కలిగిస్తాయి. ఈ గింజలలో విటమిన్లు, ఖనిజాలు, ఇతర ఆహార ఔషధాలు ఉన్నాయి. ఇవి మన ఆరోగ్యాన్ని పెంచేందుకు సహాయపడతాయి. మరి, బొప్పాయి గింజలు తినడం వల్ల కలిగే కొన్ని ముఖ్యమైన ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇక్కడ తెలుసుకుందాం. 2. శరీరంలో విషపదార్థాలను తొలగించడం:

బొప్పాయి గింజలు డిటాక్సిఫైయింగ్ లక్షణాలను కలిగి ఉంటాయి. వీటిలో ఉండే అంసం, ప్రత్యేక రసాయనాలు, యాంటీ-ఆక్సిడెంట్ల వలన శరీరంలో ఉన్న టాక్సిన్లు తొలగించబడతాయి. తద్వారా రక్తం శుద్ధి చేయబడుతుంది.

3. హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడం:

బొప్పాయి గింజలలో ఉండే ఒమెగా-3 ఫ్యాటీ ఆమ్లాలు, ఇతర పోషకాలు గుండెకు మేలు చేస్తాయి. ఇవి చెడు కొలెస్టరాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే మంచి కొలెస్టరాల్‌ను పెంచతాయి. దీని వలన హృదయ సంబంధిత వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చు.

4.అవార్ధి (కేన్సర్) నిరోధక లక్షణాలు:



బొప్పాయి గింజల్లో ఉండే కొన్ని రసాయనాలు కేన్సర్‌ను నిరోధించే లక్షణాలను కలిగి ఉంటాయి. అవి క్యాన్సర్ సృష్టించే ఉత్పత్తులను నశింపజేస్తాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం ఈ గింజలు క్యాన్సర్ సెల్స్‌ను అడ్డుకుంటాయని ధ్రువీకరించాయి.


5.లివర్ ఆరోగ్యాన్ని కాపాడటం:

బొప్పాయి గింజలు లివర్ ఆరోగ్యాన్ని పెంచుతాయి. ఇవి లివర్ డిటాక్సిఫికేషన్ కు సహాయపడతాయి. అలాగే మంట తగ్గించడంలో కూడా మేలు చేస్తాయి.

6.బ్లడ్ షుగర్ స్థాయిలను నియంత్రించడం:

బొప్పాయి గింజలు మధుమేహం ఉన్నవారికి చాలా ఉపయోగకరమైనవి. ఈ గింజలు ఇన్‌సులిన్ స్థాయిలను సమతుల్యంగా ఉంచడంలో సహాయపడతాయి. కొంతమంది అధ్యయనాలు సూచించినట్లుగా వీటిని తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్ లో ఉంటాయి.

# ఓరీ దేవుడో..ప్రతిరోజు స్నానం చేయడం వల్ల ఇన్ని నష్టాలా..?



ప్రతిరోజూ స్నానం చేయడం ఇకపై తప్పనిసరి నియమం కాదు. చర్మ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, మనం స్నానం చేయడానికి సరైన మార్గాన్ని అవలంబించాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇది మీ దినచర్య, చర్మ రకం, వాతావరణంపై ఆధారపడి ఉంటుంది. ఎక్కువగా స్నానం చేయడం వల్ల చర్మం సహజ రక్షణ దెబ్బతింటుంది. అమెరికాలోని హార్వర్డ్ విశ్వవిద్యాలయంతో సహా అనేక వైద్య సంస్థలు వారానికి 2 నుండి 3 సార్లు స్నానం చేయడం సరిపోతుందని చెప్పాయి. ముఖ్యంగా ఎక్కువ శారీరక శ్రమ చేయని లేదా చల్లని ప్రాంతాల్లో నివసించే వారికి ప్రతిరోజూ అవసరం లేదని చెబుతున్నారు.

ప్రతిరోజూ స్నానం చేయడం వల్ల చర్మంపై ఎలాంటి ప్రభావం ఉంటుంది?

రోజూ స్నానం చేయడం వల్ల మన చర్మంలోని సహజ నూనె పొర తగ్గుతుంది. ఈ పొర మన చర్మాన్ని బ్యాక్టీరియా, దుమ్ము, కాలుష్యం నుండి రక్షిస్తుంది. తరచుగా స్నానం చేయడం వల్ల ఈ పొర తగ్గుతుంది. దీంతో చర్మం పొడిబారడం, దురద, అలెర్జీలు వంటి సమస్యలను కలిగిస్తుంది. ముఖ్యంగా సున్నితమైన లేదా పొడి చర్మం ఉన్నవారు ప్రతిరోజూ సబ్బు లేదా కఠినమైన క్లెన్సర్‌లను వాడకుండా ఉండాలి.పరిశోధన, నిపుణుల అభిప్రాయం ఏం చెబుతుంది?

చాలా అధ్యయనాలు ఎక్కువగా స్నానం చేయడం వల్ల శరీర సూక్ష్మజీవుల సమతుల్యత కూడా దెబ్బతింటుందని చెబుతున్నాయి. ఇవి మన చర్మ ఆరోగ్యాన్ని కాపాడే సూక్ష్మజీవులు.

ప్రతిరోజూ స్నానం చేయడం ఎప్పుడు అవసరం? మీరు వేడి, తేమతో కూడిన వాతావరణంలో నివసిస్తుంటే, వ్యాయామం చేస్తే, బయట పని చేస్తే లేదా ఎక్కువగా చెమట పడుతుంటే, మీరు ప్రతిరోజూ స్నానం చేయాలి. దీనితో పాటు, ఇన్ఫెక్షన్ లేదా చర్మపు చికాకును నివారించడానికి మీరు క్రమం తప్పకుండా శుభ్రపరచడం కూడా అవసరం. కానీ మీరు ప్రతిసారీ సబ్బు లేదా బాడీ వాష్ ఉపయోగించాలని దీని అర్థం కాదు. స్నానం చేయటం ద్వారా శరీరాన్ని శుభ్రం చేసుకోవాలంటే కేవలం నీటితో కూడా చేయవచ్చు అంటున్నారు. ఎంత సేపు స్నానం చేయాలి? అయితే, కొందరు చాలా ఎక్కువ సమయం పాటు స్నానం చేస్తుంటారు. నీటిలో ఎక్కువ సమయం గడపడం వల్ల చర్మంతోపాటు జుట్టు కూడా దెబ్బతింటుదని నిపుణులు చెబుతున్నారు. స్నానం చేసే సమయం సుమారు 3-5 నిమిషాల పాటు చేస్తే సరిపోతుందని సూచిస్తున్నారు. శరీరంలోని ప్రతీ ప్రదేశాన్ని రుద్దుతూ ఉండకుండా.. ముఖ్యంగా చంకలు, ముఖం లాంటి ప్రదేశాలపై దృష్టి పెట్టాలని చెబుతున్నారు. అలాగే, ప్రతి రోజూ తలకు షాంపూ పెట్టాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. చాలా రకాల వెంట్రుకలకు వారానికి రెండు, మూడు సార్లు పెడితే సరిపోతుందని సూచిస్తున్నారు. మనలో చాలా మంది ప్రతిరోజూ స్నానం చేయడం తప్పనిసరి అలవాటు అని నమ్ముతారు. పరిశుభ్రత, తాజాదనం, ఆరోగ్యం కోసం రోజూ స్నానం చేయాల్సిందే అంటుంటారు.. కానీ ఇటీవలి సంవత్సరాలలో చర్మ నిపుణులు, చర్మవ్యాధి నిపుణుల అభిప్రాయం దీనిపై కొంచెం మారిపోయింది. ఇప్పుడు ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ స్నానం చేయడం అవసరం లేదని, కానీ అది మీ చర్మ రకం, జీవనశైలి, వాతావరణంపై ఆధారపడి ఉంటుందని చెబుతున్నారు.

# సినిమా



# ఎన్టీఆర్ మీకు అన్నా.. నాకు తమ్ముడు.. హృతిక్ రోషన్..

డైరెక్టర్ అయాన్ ముఖర్జీ తెరకెక్కించిన లేటేస్ట్ మూవీ వార్ 2. %=ఖీ% స్పై యూనివర్స్ నుంచి వస్తోన్న ఈ సినిమా కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇందులో మ్యాన్ ఆఫ్ మ్యాసెస్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ప్రధాన పాత్రలలో నటించగా.. మూవీ కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం వార్ 2 ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు మేకర్స్.

ఈ సందర్భంగా హృతిక్ మాట్లాడుతూ.." తారక్ మీకు అన్న.. నాకు తమ్ముడు.. మనం అందరం ఒకే కుటుంబం. చాలా కాలం క్రితం క్రిష్ షూటింగ్ కోసం ఇక్కడకు వచ్చాను. తెలుగు ప్రజల అభిమానం, ప్రేమ చూసి ఆశ్చర్యపోయాను. ఇప్పుడు మరోసారి మీ ముందుకు వచ్చాను. తారక్ నేను.. కోస్టార్స్ గా స్టార్ట్ చేశాము. కానీ చివరకు ఇద్దరం బ్రదర్స్ అయ్యాం. తారక్ రియల్ టైగర్. ఎన్టీఆర్ బెస్ట్ చెఫ్. మీరందరూ నాకు ఒక ప్రామిస్ ఇవ్వాలి. నేను కూడ మీకు ప్రామిస్ ఇస్తున్నాను. మీరందరూ నా తమ్ముడిని ఎప్పటికీ ఇలాగే ప్రేమించాలి. నా కెరీర్ లోనే వార్-2 టాప్ ప్లేస్ లో ఉంటుంది . నాకు ఇందులో కబీర్ పాత్ర చేసినప్పుడు ఎంతో గుర్తింపు వచ్చింది. ఎవరూ మిస్ అవ్వొద్దు. యాక్షన్ సీన్లలో ఎన్నో గాయాలు అయ్యాయి. నేను గాయాలు అయితే వెంటనే కోలుకోలేను".

"కానీ ఎన్టీఆర్ మాత్రం చాలా స్ట్రాంగ్. వెంటనే నేను ఓకే అంటాడు. ఎన్టీఆర్ ను చూస్తే నాకు చాలా సంతోషంగా అనిపించేది. నేను సినిమా షూటింగ్ టైమ్ లో గాయాలు అయినప్పుడు ఇది వర్కౌట్ అవుతుందా అనుకునే వాడిని. కానీ ఇప్పుడు మీ ప్రేమను చూస్తుంటే కచ్చితంగా వర్కౌట్ అవుతుందని అనిపిస్తోంది. తారక్ ను చూస్తే నన్ను నేను చూసినట్టే అనిపిస్తోంది. తారక్ కూడా నా లాగే కష్టపడుతాడు. ఒక్క టేక్ లోనే సీన్ కంప్లీట్ చేస్తాడు. అతను వన్ టేక్ యాక్టర్. నేను తారక్ నుంచి ఎంతో నేర్చుకున్నాను. షాట్ కు ఎలా వెళ్లాలో ఎన్టీఆర్ ను చూసి వందశాతం నేర్చుకున్నాను. అతను నటించిన షాట్ ను ఎవరూ నిర్ణయించక్కర్లేదు. అతను సీన్ కోసం వందశాతం ఎఫర్ట్ పెడుతాడు. నేను ఫ్యూచర్ లో చేసే సినిమాల్లో తారక్ లాగా ఎఫర్ట్ పెడతా. తారక్ యాక్టర్ మాత్రమే కాదు. అతను బెస్ట్ షెఫ్. తారక్ నువ్వు నాకు ఒక ప్రామిస్ ఇవ్వాలి. మనం



తర్వాత సినిమాలు చేసినా చేయకపోయినా పర్లేదు. కానీ నువ్వు నాకు ఎప్పటికీ బిర్యానీ వండి పెట్టాలి " అని అన్నారు.

# ఆ ఎన్టీఆర్ ఆశీస్సులు ఉన్నంతకాలం నన్ను ఎవరూ ఆపలేరు.. ఎన్టీఆర్..

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, హృతిక్ ప్రధాన పాత్రలలో నటించిన లేటేస్ట్ మూవీ వార్ 2. డైరెక్టర్ అయాన్ ముఖర్జీ తెరకెక్కించిన ఈ సినిమా ఆగస్ట్ 14న అడియన్స్ ముందుకు రానుంది. ఈ క్రమంలోనే హైదరాబాద్ లో ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు మేకర్స్. ఈ సందర్భంగా ఎన్టీఆర్ మాట్లాడుతూ.. ఈ సినిమా చేయడానికి కారణం కథ, ఇతర విషయాలు కాదు.. నువ్వు ఈ సినిమా చేయాలి. మీ అభిమానులు గర్వపడేలా ఈ మూవీ తీస్తా అని చెప్పిన ఆదిత్య చోప్రా గారికి నా ధన్యవాదాలు అన్నారు.

"ఈరోజు ఇంత అద్భుతంగా మీ అందరితో ఈ పండగ జరుపుకోవడానికి నన్ను బాగా బలవంతపెట్టిన నాగవంశీకి థాంక్స్. 13 ఏళ్ల క్రితం బాద్షా ఈవెంట్ సమయంలో వరంగల్ లో తొక్కిసలాటలో ఓ అభిమాని చనిపోవడం నన్ను ఎంతో బాధపెట్టింది. అందుకే నేను పబ్లిక్ ఈవెంట్స్ అంటే భయపడతాను. వార్ 2 నేను చేయడానికి కారణం ఆదిత్య చోప్రా. ఈ సినిమా నువ్వు చేయాలి. మీ అభిమానులు గర్వపడేలా ఈ సినిమాను తీస్తానుఅని చెప్పి.. నాకు ఈ సినిమా చేసేందుకు భరోసా ఇచ్చిన ఆదిత్య చోప్రా గారికి థాంక్స్. నన్ను యశ్ రాజ్ ఫిల్మ్స్ యూనివర్స్ లోకి తీసుకున్నందుకు థాంక్స్. నన్ను ముంబైలో జాగ్రత్తగా, కుటుంబంలా చూసుకున్నందుకు.. %=ఖీ% టీమ్ మొత్తానికి థాంక్స్. అయాన్ తెరకెక్కించిన బ్రహ్మాస్త్ర సినిమా వేడుకకు నేను అతిథిగా రావాల్సింది. కొన్ని కారణాలతో నేను రాలేకపోయాను. అప్పుడు అయాన్ కూడా రాలేదు. కానీ ఇప్పుడు నా దర్శకుడిగా వచ్చాడు. ఇద్దరు స్టార్స్‌ను పెట్టుకుని మూవీని ఈ స్థాయిలో తీయడం నిజంగా అద్భుతం. మూవీని అద్భుతంగా తీయడానికి ఆయన ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపాడు.

25 సంవత్సరాల క్రితం కహెూ నా ప్యార్ కో సినిమా చూసినప్పుడు హృతిక్ డ్యాన్స్ చూసి మెస్మరైజ్ అయ్యాను. 25 ఏళ్ల తర్వాత ఆయన పక్కన ఆయనతోపాటు యాక్ట్ చేయడానికి.. ఆయనతో డ్యాన్స్ చేసినప్పుడు.. హృతిక్ రోషన్ ఇండియాలోనే బెస్ట్ డ్యాన్సర్. ఆయనతో కలిసి డ్యాన్స్ చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. ఇండియాలో ఉన్న గొప్ప నటుల్లో 'హృతిక్ రోషన్' ఒకరు. భారతదేశంలో ఆయన గొప్ప డ్యాన్సర్. ఇది ఎన్టీఆర్ చేస్తున్న హిందీ సినిమానే కాదు, హృతిక్ చేస్తున్న తెలుగు మూవీ కూడా. 25 సంవత్సరాల క్రితం నిన్ను చూడాలని అనే సినిమాతో నా కెరీర్ స్టార్ట్ అయ్యింది. శ్రీ రామోజీరావు గారు నన్ను ఆయన బ్యానర్ లో నన్ను ఇంట్రడ్యూస్ చేశారు. 25 ఏళ్ల క్రితం ఆ సినిమా ఓపెనింగ్ కోసం వెళ్లినప్పుడు మా నాన్న, మా అమ్మ మాత్రమే ఉంది. కానీ మొట్ట మొదటి సారి మూజీబ్ అనే అభిమాని.. ఇప్పటికీ నాతోనే ఉన్నాడు. ఇంతమంది నా అభిమానులు కావడం నా అదృష్టం. సినిమాలో చాలా ట్విస్టులు ఉన్నాయి..కానీ వాటిని మీరు బయటకు పెట్టకండి. దయచేసి ఈ సినిమాను ఎంజాయ్ చేయండి. డబుల్ కాలర్ ఎత్తాను.. కుమ్మేద్దాం. మళ్లీ వార్ 2 సక్సెస్ మీట్ కు కలుద్దాం" అని అన్నారు ఎన్టీఆర్.



# 4 ఏళ్లుగా ఓటీటీని శాసిస్తున్న మహేష్ బాబు సినిమా..



సూపర్ స్టార్ మహేష్ బాబు క్రేజ్ గురించి చెప్పక్కర్లేదు. ఎన్నో సూపర్ హిట్ చిత్రాలతో దేశంలోనే కాకుండా వరల్డ్ వైడ్ ఫాలోయింగ్ సంపాదించుకున్నారు. ఇటీవల 50వ పుట్టిన రోజు వేడుకలను జరుపుకున్నారు మహేష్. ఐదు పదుల వయసులోనూ పాతికేళ్ల కుర్రాడిలా కనిపిస్తూ.. హాలీవుడ్ హీరోలాంటి కటౌట్ తో అభిమానులను ఆశ్చర్యపరుస్తున్నారు. అంతేకాదు.. మహేష్ కు అమ్మాయిల ఫాలోయింగ్ సైతం ఎక్కువే. మహేష్ తమ కెరీర్ మొత్తంలో ఎన్నో బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకున్నారు. కానీ ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న ఒక సినిమా అటు బాక్సాఫీస్ రికార్డ్స్ బ్రేక్ చేసింది. అలాగే గత నాలుగేళ్లుగా ఓటీటీలో దూసుకుపోతుంది. ఇప్పటివరకు నెంబర్ వన్ మూవీగా హిస్టరీ రిపీట్ చేసింది ఈ సినిమా. ఇంతకీ ఆ మూవీ పేరేంటో తెలుసా..?మహేష్ బాబు ప్రధాన పాత్రలో నిర్మించిన ఈ మూవీ దాదాపు 75 కోట్లతో నిర్మించారు. ఐదేళ్ల క్రితం విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రికార్డ్స్ బ్రేక్ చేసింది. సంవత్సరాలు గడిచినప్పటికీ ఈ మూవీ మాత్రం ఓటీటీలో దూసుకుపోతుంది. ఆ సినిమా మరెదో కాదు.. సరిలేరు నీకెవ్వరు. 2020లో విడుదలైన ఈ చిత్రానికి అనిల్ రావిపూడి దర్శకత్వం వహించారు. ఇందులో మహేష్ బాబు, రష్మిక మందన్న, విజయశాంతి, ప్రకాష్ రాజ్, రాజేంద్ర ప్రసాద్ వంటి అద్భుతమైన నటులు నటించారు.ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, జి. మహేష్ బాబు ఎంటర్టైన్మెంట్స్, ఎకె ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మించాయి. దాదాపు 75 కోట్లతో తెరకెక్కించిన మూవీ ప్రపంచవ్యాప్తంగా రూ.214.8 కోట్లు వసూలు చేసింది. ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించారు. ఇప్పటికీ ఈ సినిమా అమెజాన్ ప్రైమ్ వీడియోలో దూసుకుపోతుంది.




# కీర్తి అందం చూస్తే ఫిదా అవ్వాల్సిందే..చీరలో ఎంతబాగుందో..

అందాల ముద్దుగుమ్మ కీర్తి సురేష్ గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఈ బ్యూటీ రామ్ పోతీనేని సరసన నేను శైలజ సినిమాతో తెలుగు చిత్రపరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ బ్యూటీ మొదటి సినిమాతోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకొని ఏకంగా అవార్డ్సు అందుకుంది. కానీ ఈ బ్యూటీకి అంతగా గుర్తింపు రాలేదు అని చెప్పాలి.తర్వాత నేను లోకల్, సర్కారు వారి పాట, దసరా వంటి చాలా సినిమాల్లో నటించి తన నటనతో ఎంతో మందిని ఆకట్టుకుంది. కానీ ఈ బ్యూటీ నటించిన అన్నిసినిమాల్లోకెల్లా, మహానటి సినిమా మాత్రమే ఈ ముద్దుగుమ్మను ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ ను చేసింది. దీంతో ఈ మూవీ తర్వాత కీర్తిసురేష్‌కు చాలా ఆఫర్స్ రావడం జరిగింది.ఇక తెలుగులో చాలా సినిమాల్లో నటించిన ఈ ముద్దుగుమ్మ ఇక్కడ ఆఫర్స్ తగ్గడంతో బాలీవుడ్ చెక్కేసింది. అక్కడ బేబీ జాన్ సినిమాతో బాలీవుడ్ అభిమానులను పలకరించింది. అయితే మూవీ హిట్ అందుకోకపోయినప్పటికీ ఈ అమ్మడుకు మాత్రం మంచి క్రేజ్ వచ్చిందనే చెప్పాలి.దీంతో పలు చిత్రాల్లో అవకాశాలు రావడంతో అక్కడ బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇక కీర్తి డిసెంబర్‌లో తన చిన్ననాటి స్నేహితుడిని వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ అమ్మడు పెళ్లి తర్వాత గ్లామర్ మరింత పెంచింది. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ వరస ఫొటో షూట్స్‌తో కుర్రకారుకు నిద్రలేకుండా చేస్తుంది.తాజాగా ఈ చిన్నది సింపుల్ చీరలో, పచ్చటి ప్రకృతి మధ్య సూర్య కిరణాలను ఆస్వాధిస్తూ.. పలు ఫొటోలకు ఫోజులిచ్చింది. ఆ ఫొటోల్లో ఈ బ్యూటీ అందం చూస్తే ఎవ్వరికైనా మతిపోవాల్సిందే. అంతలా ఈ చిన్నది పిక్స్ నెటిజన్స్‌ను తెగ ఆకట్టుకుంటున్నాయి.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..